## ఏపీలో నేటి నుంచి ఇంటర్ ఎగ్జామ్స్

ఏపీలో ఇంటర్ పరీక్షలకు తెర లేస్తోంది. రేపు (మార్చి 1) ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు... మార్చి 3 నుంచి ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 20 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,535 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

## హైదరాబాద్ శివారులో అగ్ని ప్రమాదం

హైదరాబాద్ శివార్లలో అగ్ని ప్రమాదం సంభవించి ముగ్గురు మృత్యువాత పడ్డారు. రంగారెడ్డి జిల్లా నార్సింగి మండలం పుప్పాలగూడలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. రెండంతస్తుల భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో మంటలు చెలరేగాయి. దట్టమైన పొగ వ్యాపించడంతో ఊపిరాడక ముగ్గురు మృతి చెందారు. లంగర్‌హౌస్ అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకొని

సూర్యాపేట | శనివారం | 01-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 16 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు..

- సొరంగంలో మృతదేహాలు లభించాయని జరుగుతోన్న ప్రచారంలో వాస్తవం లేదన్న కలెక్టర్
- సమాచారం ఉంటే తామే వెల్లడిస్తామన్న కలెక్టర్



ఫిబ్రవరి28,(నిజం చెపుతాం) ఎస్ఎల్‌బీసీ సొరంగంలో మృతదేహాలు లభించాయన్న వార్తలపై నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ సంతోష్ స్పందించారు. టన్నెల్‌లో మృతదేహాలు లభించాయని జరుగుతోన్న ప్రచారంలో వాస్తవం లేదని ఆయన తెలిపారు. ఇలాంటి తప్పుడు వార్తలను ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. సొరంగంలో గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఏదైనా సమాచారం ఉంటే తాము వెల్లడిస్తామని తెలిపారు. అసత్య ప్రచారాలు నమ్మవద్దని అన్నారు.

### ఆ తర్వాతే మృతదేహాలా, కాదా తెలిసే అవకాశం...

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యల్లో పురోగతి లభించింది. గల్లంతైన వారి ఆచూకీ కోసం పలు విధాలుగా గాలింపు చర్యలు చేపట్టారు. మిగతా 2వ పేజిలో..



- రక్షణ మంత్రిగా రాజ్నాథ్ సింగ్ సహకారం, మద్దతు ఎంతో అవసరం
- ఇంజనీర్ల అవసరం కూడా మన దేశానికి చాలా ఉంది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## దేశ రక్షణలో.. హైదరాబాద్ కీలకం

**హైదరాబాద్-బెంగళూరు నగరాల మధ్య డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ను ఏర్పాటు చేయాలి**

- రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెడతాం
- తెలంగాణ ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేస్తుంది
- గచ్చిబౌలి స్టేడియంలో విజ్ఞాన్ వైభవ్- 2025 ప్రదర్శనను ప్రారంభించిన రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్

2

హైదరాబాద్,ఫిబ్రవరి28,(నిజం చెపుతాం) రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టడంలో తెలంగాణ ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ మేరకు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కావాలన్నారు.దేశ రక్షణ రంగానికి ముఖ్య కేంద్రాలుగా ఉన్న హైదరాబాద్-బెంగళూరు నగరాల మధ్య డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ను ఏర్పాటు చేయాలని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ గారిని కోరారు.



## బీజేపీ పాలనలో దేశంలో అణిచివేత కొనసాగుతోంది

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎద్దేవా**

- సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే
- ఏడాది కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం
- సర్వేలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం సామాజిక న్యాయం గురించి మాట్లాడుతోంది

2

- వరంగల్ సమీపంలోని మామునూరు వద్ద ఎయిర్ పోర్టు
- ఎయిర్ పోర్ట్స్ అథారిటీకి అనుమతి లేఖ ఇచ్చిన కేంద్రం
- ఎన్వోసీకి ఆమోద ముద్ర వేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

2

## వరంగల్ ఎయిర్ పోర్టు అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్



వరంగల్, ఫిబ్రవరి28,(నిజం చెపుతాం) వరంగల్ సమీపంలోని మామునూరు ఎయిర్ పోర్టుకు మహర్దశ పట్టింది. ఈ విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం పచ్చ జెండా ఊపింది. ఎయిర్ పోర్ట్ అభివృద్ధి, కార్యకలాపాలకు కేంద్ర పౌర విమానయాన శాఖ అనుమతి ఇచ్చింది.



## అభివృద్ధిపై దృష్టి సారించాం

- ప్రతి నియోజకవర్గంలో మినీ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తామన్న మంత్రి
- ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది
- ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే సంక్షేమం- మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఫిబ్రవరి28,(నిజం చెపుతాం) స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తామని, కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఫిక్కిలో నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## మంత్రులు చేపకూరతో విందులు చేసుకుంటున్నారు...

- విషాదంలోనూ మంత్రులు వినోదాలు చేసుకుంటున్నారని విమర్శ
- హాస్టల్ విద్యార్థులకు అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని ఆగ్రహం
- విద్యార్థులను గుళ్లో భోజనం తినమని చెప్పారంటూ ఆగ్రహం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి28,(నిజం చెపుతాం) తెలంగాణ మంత్రులు హెలికాప్టర్‌లో యాత్రలు చేస్తూ, చేపకూరతో విందు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్ఠకు చేరుకుందని ఆయన అన్నారు. విషాదంలోనూ మంత్రులు వినోదాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన ఆరోపణలు చేశారు.మంత్రులు విందులు చేసుకుంటూ, హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని ఆరోపించారు. విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని పరిస్థితుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. శివరాత్రి రోజున... అన్నం వండలేదు, గుడిలో తినండంటూ నాగర్ కర్నూలు జిల్లాలోని కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు సూచించడం దారుణమని అన్నారు.



## సమయం వచ్చినప్పుడు వారి సంగతి తేలుస్తాం

- దాడులు చేసిన వారి చిట్టాను పింకు బుక్‌లో రాసుకుంటాం -సింగోటం ఆలయానికి కేసీఆర్ రూ.17 కోట్లు మంజూరు చేశారు
- ఆ నిధులను జూపల్లి కృష్ణారావు రద్దు చేశారని ఆరోపణ
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

2

## గాంధీ భవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం

- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం
- ఉప్పల్ నియోజకవర్గం నుంచి హాజరైన పరమేశ్వర్‌రెడ్డి

2




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 28 (నిజం చెబుతాం)గాంధీ భవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐసీసీ మాజీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీకి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. అనంతరం నూతన ఇంఛార్జ్‌గా వచ్చిన మీనాక్షి నటరాజన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు కోర్టులో ఊరట



హైదరాబాద్,ఫిబ్రవరి28,(నిజం చెపుతాం) గోషామహల్ ఎమ్మెల్యే, తెలంగాణ బీజేపీ నేత రాజాసింగ్‌కు ప్రజాప్రతినిధుల కోర్టులో ఊరట లభించింది. ఆయన మీద ఉన్న విద్వేషపూరిత ప్రసంగం కేసులను న్యాయస్థానం కొట్టివేసింది. హైదరాబాద్‌లో ఐదు పోలీస్ స్టేషన్‌లలో ఆయనపై విద్వేషపూరిత ప్రసంగం కేసులు నమోదయ్యాయి. ఈ కేసులపై విచారణ చేపట్టిన ప్రజాప్రతినిధుల కోర్టు, మరోసారి ఇలాంటి ప్రసంగాలు చేయవద్దని హెచ్చరిస్తూ కేసులను కొట్టివేసింది. మహాశివరాత్రి సందర్భంగా ఆయన విడుదల చేసిన ఒక వీడియో కూడా వైరల్‌గా మారింది. శివరాత్రి పర్వదినం సందర్భంగా హిందువుల దుకాణాల్లో మాత్రమే పూజా సామాగ్రిని కొనుగోలు చేయాలని, పూజా సామాగ్రి కొనేముందు అమ్మకందారులు పవిత్రంగా ఉన్నారా లేదా చూసుకోవాలని, వారు బొట్టు ధరించి ఉన్నారా చూడాలని సూచించారు.

## దేశ రక్షణలో హైదరాబాద్ అత్యంత కీలకం

**మొదటిపేజీ తరువాయి..**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన విజ్ఞాన్ వైభవ్- 2025 ప్రదర్శనను రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించారు. సభా ప్రాంగణంలో శాస్త్ర రంగంలో దిగ్గజులైన దివంగత భారతరత్నాలు సీవీ రామన్, అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి కీలక అంశాలను ప్రస్తావించారు."తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకించి హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న బీడీఎల్, డీఆర్డీఓ, మిథాని, హెచ్ఎల్ వంటి సంస్థలు దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తదితర ఉత్పత్తులను తయారు చేస్తున్నాయి. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్ తో పాటు బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయి. ఈ రెండు నగరాల మధ్య "హైదరాబాద్ బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్"ను ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని గతంలోనూ కోరామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. "హైదరాబాద్ - బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్" ఏర్పాటు ద్వారా రక్షణ రంగంలో భారీగా పెట్టుబడులు వస్తాయి. స్కైరూట్ లాంటి స్టార్టప్, ప్రైవేటు సంస్థలు ఇప్పటికే రాకెట్లను తయారు చేస్తున్నాయి. కారిడార్ ప్రకటన రక్షణ రంగానికి మరింత ఊతం ఇచ్చినట్టు అవుతుంది. హైదరాబాద్- బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు రక్షణ మంత్రిగా రాజ్నాథ్ సింగ్ సహకారం, మద్దతు ఎంతో అవసరం. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వంగా మేము ప్రయత్నిస్తామని సీఎం రేవంత్ చెప్పారు.దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపైనే ఉంది. ఐటీ నిపుణులతో పాటు సంప్రదాయ కోర్సులు చదివే ఇంజనీర్ల అవసరం కూడా మన దేశానికి చాలా ఉంది. యువతను ఆ దిశగా ప్రోత్సహించేందుకు సంప్రదాయ ఇంజనీరింగ్ కోర్సులకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నాం. లక్షలాది మంది విద్యార్థిని విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించి, దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తి నింపడంలో ఇలాంటి ఎగ్జిబిషన్స్ ఉపయోగపడతాయి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు

**మొదటిపేజీ తరువాయి..**

ఎస్ఎల్బీసీ టన్నెల్లో సహాయక చర్యల్లో పురోగతి లభించింది. గల్లంతైన వారి ఆచూకీ కోసం పలు విధాలుగా గాలింపు చర్యలు చేపట్టారు. గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ టెక్నాలజీ ద్వారా సొరంగాన్ని స్కానింగ్ చేశారు. సొరంగంలో ఐదు చోట్ల మెత్తని భాగాలు ఉన్నట్లు గుర్తించారు. సొరంగంలో చిక్కుకున్న వారు అక్కడే ఉన్నట్లుగా అధికారులు భావిస్తున్నారు. ఈ మెత్తని భాగాలు మానవ మృతదేహాలు కావొచ్చు లేదా కాకపోవచ్చని అధికారులు చెబుతున్నారు. మెత్తని భాగాలు ఉన్నచోట అధికారులు తవ్వకాలు జరపనున్నారు. తవ్వకాలు జరిగిన తర్వాతే అవి మృతదేహాలా, కాదా? అనే స్పష్టత రానుంది.

## బీజేపీ పాలనలో దేశంలో అణిచివేత కొనసాగుతోంది

**మొదటిపేజీ తరువాయి..**

కుటుంబ సర్వేలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం కూడా సామాజిక న్యాయం గురించి మాట్లాడుతోందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. గాంధీ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు.బీజేపీ పాలనలో దేశంలో అన్ని విధాలుగా అణిచివేత కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. ఇప్పుడు జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం అవసరమని ఆయన అన్నారు. రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్యానించారు. ఏడాది కాలంలోనే తాము ఎన్నో అభివృద్ధి పనులు చేశామని అన్నారు.అయితే, వాటిని ప్రచారం చేసుకోవడంలో వెనుకబడిపోయామని తెలిపారు. దేశం మొత్తంలో ఈ ఏడాది తెలంగాణలోనే ఎక్కువ ధాన్యం పండించినట్లు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన అన్నారు.

## అభివృద్ధిపై దృష్టి సారించాం

**మొదటిపేజీ తరువాయి..**

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇండస్ట్రియల్ పార్కులో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. చేవెళ్లలో దళితులకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే, సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించామని అన్నారు.తాము అధికారంలోకి రాగానే పారిశ్రామికవేత్తలకు చెల్లించాల్సిన బకాయిలపై దృష్టి సారించామని తెలిపారు. ఎక్కువ మంది కార్మికులకు ఉపాధిని అందించే ఎంఎస్ఎంఈ ప్రత్యేక పాలసీని తీసుకువచ్చినట్లు చెప్పారు. రుణాలు పొందడంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా ప్రత్యేక బృందాన్ని నియమించి, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సమయం వచ్చినప్పుడు వారి సంగతి తేలుస్తామన్న కవిత

**మొదటిపేజీ తరువాయి..**

తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేసిన వారి చిట్టా పింకు బుక్లో రాసుకుంటామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. తమకు సమయం వచ్చినప్పుడు వారి సంగతిని తేలుస్తామని ఆమె హెచ్చరించారు. నేడు కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ, సింగోటం లింగాకార లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం కోసం గతంలో కేసీఆర్ రూ.17 కోట్లు మంజూరు చేస్తే, ఆ నిధులను జూపల్లి కృష్ణారావు రద్దు చేయడం దారుణమని పేర్కొన్నారు.ఒక ప్రభుత్వంలో ఇచ్చినటువంటి పథకాలు తర్వాత ప్రభుత్వం కొనసాగించాలని అన్నారు. అప్పుడే ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ప్రజల మీద కక్ష కట్టినట్లుగా దేవుడిపై కూడా కక్ష కట్టి రూ.17 కోట్లను రద్దు చేయించడం విడ్డూరమని అన్నారు. ఈ రద్దు చేసిన నిధులను తక్షణమే ఆలయ అభివృద్ధి కోసం ఉపయోగించాలని డిమాండ్ చేశారు.కొల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సామాజిక మాధ్యమంలో పోస్టులు పెడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని ఆమె అన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్త శ్రీధర్ రెడ్డిని హత్య చేశారని ఆరోపించారు. జూపల్లి కృష్ణారావు టూరిజం మంత్రిగా కాకుండా, కొల్లాపూర్ నియోజకవర్గానికి అప్పుడప్పుడు వస్తూ 'టూరిస్ట్ మంత్రి'గా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

## పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్




**- మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు**




ఆలేరు ఫిబ్రవరి 28 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు.అనంతరం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను వాటి పటి తీరు గూర్చి అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ షెడ్ ను పరిశీలించారు.అలాగే పాఠశాలలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమం లో ఆలేరు తహశీల్దారు అంజి రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రామన్నపేట మండలాన్ని అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంగా ప్రకటించాలి..

**-కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి**
**-త్వరలో అన్ని పార్టీల నాయకులతో, ప్రజాసంఘాలతో ఉద్యమిస్తాం**
**-రామన్నపేట నియోజకవర్గం కోసం ఐక్యంగా పోరాడుతాం**
**-కామ్రేడ్ రెబ్బసు రాములు సిపిఐ జిల్లా నాయకులు**




రామన్నపేట ఫిబ్రవరి 28 (నిజం చెపుతాం)కేంద్ర ప్రభుత్వం, డేలిమిటేషన్ కమిటీ సమన్వయంతో కొత్తగా 2026 సంవత్సరంలో అసెంబ్లీ నియోజకవర్గం మరియు పార్లమెంట్ నియోజకవర్గాలు కొత్తగా పునర్విభజన చేపట్టబోతున్నందున అందుకు అనుకూలంగా భువనగిరి పార్లమెంటు పరిధిలోని మునుపటి రామన్నపేట నియోజకవర్గాన్ని తిరిగి రామన్నపేట మండల కేంద్రాన్ని నియోజకవర్గముగా ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా నాయకులు రెబ్బస్ రాములు శుక్రవారం విలేకర్ల సమావేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శివరాత్రి సమ్మయ్యలు పాల్గొనగా రాములు మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గం నాడు అసెంబ్లీ ఏర్పాటులో 1952లో ఈ నియోజకవర్గానికి ఆరు మండలాలతో కలిపి రామన్నపేట అందుబాటులో ఉంటుందని గమనించి ఇక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా రామన్నపేట, వలిగొండ, ఆత్మకూర్, మోత్కూర్, గుండాల, శాలిగౌరారం మండలంలోని రామంజపురం, ఉప్పులంజా గ్రామాలు మరియు నార్కట్పల్లి మండలంలోని అమ్మనబోలు, పల్లెపాడు హంసలోనిబావి కలిపి రామన్నపేట కేంద్రాన్ని నియోజకవర్గంగా ప్రకటించడం జరిగినది. నాటి నుండి నేటి వరకు 2008 వ సంవత్సరం వరకు ఎలాంటి ఇబ్బందులు ఇక్కడ ప్రజలకు జరగలేదు. కానీ 2008 సంవత్సరంలో రామన్నపేట నియోజకవర్గం జనాభా శాతం తక్కువ ఉన్నదని నియోజకవర్గాన్ని డెలివిటేషన్ కమిటీ రద్దుచేసి హుజూర్నగర్ మండలాన్ని అసెంబ్లీ కేంద్రంగా ప్రకటించారు. రద్దు చేసే సమయంలో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుంది ఇక్కడ నియోజవర్గం ఎమ్మెల్యేగా మాజీ మంత్రివర్యులు ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రామన్నపేట నియోజకవర్గంలోని ప్రజలంతా పలు మండలాలలో ప్రజలు ఆయా పార్టీలు సిపిఐ సిపిఎం టిడిపి బిజెపి టిఆర్ఎస్ ఒక నెల రోజుల పాటు ఆందోళన చేపట్టినా కాంగ్రెస్ ప్రభుత్వం గాని, ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి గాని పెడచెవిన పెట్టినారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి నుండి వలిగొండ భువనగిరి కేంద్రానికి, ఆత్మకూరు గుండాల ఆలేరు కేంద్రానికి, మోత్కూరు తుంగతుర్తి కేంద్రానికి, రామన్నపేట ను నకిరేకల్ కేంద్రానికి ముక్కలు ముక్కలుగా విడదీశారన్నారు. ఇక్కడ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పుడు జరిగే అసెంబ్లీ ప్రతిపాదనలలో భాగంగా 2025 నుండి 26 వరకు ఆయా రాష్ట్రాలలో ప్రతిపాదనలు జరుగుతున్న సందర్భంగా మన రాష్ట్రం నుండి కూడా రామన్నపేట నియోజకవర్గం కేంద్రంగా చౌటుప్పల నారాయణపురం వలిగొండ మోత్కూరు ఆత్మకూరు మండలాలను కలిపి రామన్నపేట పాత నియోజకవర్గ కేంద్రంగా కేంద్ర ప్రభుత్వం, డేలిమిటేషన్ కమిటీ ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అతి త్వరలో ఈ ప్రాంత ప్రజలను మరియు వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులను, మాజీ సర్పంచులు ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, కౌన్సిలర్లు ఈ ప్రాంత ప్రజల పక్షాన ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని అతి త్వరలో రూపొందిస్తామని ఆయన అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గముగా రామన్నపేట అయ్యేంతవరకు ఇప్పటి నుండి 2026 వరకు ఉద్యమాలు చేపడతామని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సిపిఐ మండల నాయకులు వీరమల్ల ముత్తయ్య ఊట్కూర్ బగమంతా రామోజీ నరసింహ చారి ఊట్కూర్ కృష్ణ కళ్లెం దశరథ రచ్చ యాదగిరి జంపాల అంజయ్య ప్రభుత్వాన్ని కోరారు.

## వరంగల్ ఎయిర్ పోర్టు అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్



**మొదటిపేజీ తరువాయి..**

ఈ మేరకు ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు కేంద్రం అనుమతి లేఖ ఇచ్చింది. మామునూరు ఎయిర్ పోర్టు... హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు 150 కిలోమీటర్ల పరిధిలోనే ఉంది. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ ఎయిర్ పోర్టు ఇచ్చిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్వోసీ)కి కూడా కేంద్రం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తాజా అనుమతులు మంజూరు చేశారు. కాగా, శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం ఉండరాదని గతంలో జీఎంఆర్ గ్రూప్ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంపై జీఎంఆర్ గ్రూప్ ప్రతినిధులతో తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి, రామ్ మోహన్ నాయుడు చొరవతో జీఎంఆర్ గ్రూప్ మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అంగీకరించింది. ఈ క్రమంలో, మామునూరు ఎయిర్ పోర్టు పనులకు అనుమతి ఇచ్చింది. విమానశ్రయ పనులు త్వరగా చేపట్టాలని ఎయిర్ పోర్ట్స్ అథారిటీకి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆదేశించారు.

## విజ్ఞానమే ప్రగతికి మూలం..

**- శ్రీ చైతన్య స్కూల్ - చౌటుప్పల్ బ్రాంచ్**

చౌటుప్పల్,ఫిబ్రవరి 28(నిజం చెపుతాం):సమాజంలోని అన్ని రుగ్మతలకు సైన్స్ ఔషధం.దానిని అందిపుచ్చుకోవడానికి నేటితరం విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఉందని శోభ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ బి. నాగిరెడ్డి అన్నారు. తేది:28.02.25. శుక్రవారం రోజున సైన్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన తిలకించిన తర్వాత వారు పై విధంగా స్పందించారు. ప్రారంభంలో మానవుడు ప్రకృతి పరిశీలన,ప్రకృతితో నిత్యం తాను పడిన సంఘర్షణ నుండి ప్రకృతి రహస్యాలను క్రోడీకరించి వాటిని ఒక క్రమ పద్ధతిలో సమాజానికి అందించారు రాను రాను కాలంలో అనేక మార్పులు వచ్చినందున విద్యార్థుల శాస్త్రీయ అవగాహనకు పాఠశాల కేంద్రమైంది.భౌతిక శాస్త్రం రసాయన శాస్త్రం,జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం అను వాటిని తాము చదువుతున్నప్పుడు తమ మనసులో కలిగిన మరో కొత్త విషయాలకు విద్యార్థులు తమ సృజన జోడించి ప్రదర్శించడం ఎంతో బాగుందని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాల నుండి హైస్కూల్ వరకు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వీరు నో వేస్ట్ లో కాస్ట్ పద్ధతిలో తమ చుట్టూ ఉన్న అక్కరకురాని వస్తువులను



సేకరించి సబ్జెక్టు వారిగా తయారుచేసి, ప్రదర్శించిన తీరు సందర్శకులను ఆశ్చర్యపరిచింది. మానవ ఆలోచనలకు అనుగుణంగా శాస్త్రీయ సూత్రాలను,ఎలా ఉపయోగకరంగా మార్చుకోవచ్చునో తాము తయారుచేసిన పరికరాల ద్వారా అనర్గళంగా మాట్లాడుతూ పిల్లలు వ్యక్తం చేశారు.ఒక చర్య మరో చర్యకు,పాతది కొత్త దానికి ఎలా దారితీస్తుందో చెప్పారు.తమ పిల్లలు ఇంట్లో ఎంతో సాధారణంగా కనిపిస్తారని,వారు తయారుచేసిన కార్యక్రమాలు పరికరాలు,చెప్పే తీరు చూస్తే మాకు ఎంతో సంతోషం కలుగుతుందని విజ్ఞాన ప్రదర్శనను సందర్శించిన తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు.శ్రీ చైతన్య పాఠశాలల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ టి.సతీష్



మాట్లాడుతూ సైన్స్ కు సంబంధించి భవిష్యత్తులో స్పేస్ సెంటర్లో మానవ జీవనానికి అవకాశాలను వెతకడం,మానవ శరీర నిర్మాణం గురించి, పర్యావరణం గురించి,సాంఘిక శాస్త్రానికి సంబంధించి , ప్రాజెక్టుల నిర్మాణం, భూకంపాలు వాటి వెనకాల ఉన్న సూత్రాలు సంభవించే మార్పుల గురించి పిల్లల ఆలోచనలు చెప్పుకోదగ్గరిగా ఉన్నాయి అని అన్నారు.ఎంతో సందడిగా జరిగిన ఈ కార్యక్రమంలో,శోభ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డిప్యూటీ ఇంజనీర్ శివారెడ్డి సురేష్,ఆర్ఐఎం వెంకట్ రెడ్డి,కోఆర్డినేటర్ రఘువంశీ,ప్రిన్సిపల్ శ్వేతా బాన్స్,ఏవో గోపి చంద్,డీన్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




ఆలేరు ఫిబ్రవరి 28 (నిజం చెపుతాం) జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర యాదాద్రి భువనగిరి వారి సౌజన్యంతో ఫ్రెండ్స క్లబ్ ఆలేర్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎవరెస్టు ఉన్నత పాఠశాల లో జరిగిన సైన్స్ సమ్మేళనంలో పలువురు వక్తలు సివి రామన్ శాస్త్రవేత్త యొక్క గొప్పతనాన్ని గురించి,నేడు తాను అభివృద్ధి చెందుతున్న సైన్స్ గురించి,మూఢనమ్మకాల గురించి,విద్యార్థులకు వివరంగా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఎం.విజయ్ కుమార్,రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం ప్రధాన కార్యదర్శి బాలరాజు, సైన్స్ ఉపాధ్యాయులు సత్యనారాయణ,ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిత భాయ్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# టైలర్స్ డే సందర్భంగా జెండా ఆవిష్కరణ



నకిరేకల్ జనవరి 28 ( నిజం చెప్తాం )టైలర్స్ డే పురస్కరించుకుని మేరు కులస్థుల ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన జెండాను గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అవిష్కరించారు, అనంతరం పట్టణంలోని గుడిపాటి ఫంక్షన్ హాల్ లో టైలర్స్ యునియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకక నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరైయారు మాట్లాడుతూ...మనిషి శరీర ఆకృతికి తగ్గట్టు అందంగా బట్టలు కుట్టి, సమాజంలో గౌరవాన్ని, హుందాతనాన్ని పెంచేది కేవలం మేరు కులవృత్తి దారులు మాత్రమే అనే విషయాన్ని మరిచిపోరాదు. టైలర్ షాపులలో కుట్టించే బట్టలు శరీర ఆకృతికి తగ్గట్టు అందంగా ఉండడమే కాకుండా దీర్ఘ కాలం మన్నికగా ఉండి, ఎన్నిసార్లు ఉతికిన పాడవకుండా ఉండడం ప్రత్యేకత అన్ని తెలిపారు.. ఈ కార్యక్రమంలో నాయకులు, మేరు కులస్థులు, టైలర్స్ షాపు యజమానులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు..

# అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేస్తున్న వాత్సల్య ఫౌండేషన్ యువకులు




రాజన్న సిరిసిల్ల జిల్లా, పిబ్రవరి 28, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా లీల శిరీష హాస్పిటల్లో వేములవాడ పట్టణం నూకల మరి గ్రామానికి చెందిన సుంకపాక అనిత అనే ప్రెగ్నెన్సీ మహిళకు బి పాజిటివ్ బ్లడ్ అవసరం ఉందని డాక్టర్ చెప్పగా, వారి కుటుంబ సభ్యులు వాత్సల్య ఫౌండేషన్ ను సంప్రదించారు. వెంటనే వాత్సల్య ఫౌండేషన్ సభ్యుడు మాట్ల బాలరాజ్ (జిల్లెల్ల). ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే వాత్సల్య ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం అని భావించి తనే నేరుగా జిల్లెల్ల నుండి బైక్ పై రాజన్న సిరిసిల్ల సివిల్ హాస్పిటల్ కు వచ్చి బి పాజిటివ్ బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. రక్తదాత బాలరాజ్ ఇది రెండోసారి రక్తదానం చేయడం. ఈ రక్తదానం కార్యక్రమం సందర్భంగా రక్తదాత లింగంపల్లి కిరణ్ కుమార్ ( బ్లడ్ మాన్.108 ) మాట్లాడుతూ, రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి ముందుకు రావాలని 18 సంవత్సరాలు నిండిన ఆరోగ్య వంతుడైన ప్రతి ఒక్కరు రక్తదానం చేయొచ్చని, ప్రతి ఒక్కరూ గమనించగలరు. రక్తదానం చేసిన రక్త దాతలకు పండ్లు లేదా జ్యూసులు అంధించి, దూర ప్రాంతాల నుండి వచ్చి రక్తదానం చేసిన వారికి దారి ఖర్చులకు ఇవ్వండని, దయచేసి ఇది పేషెంట్ బంధుమిత్రులు అందరూ గమనించగలరని అన్నారు. ఈ రక్తదాన కార్యక్రమంలో వాత్సల్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆకారపు సుధాకర్.(జిల్లెల్ల)108 సార్లు రక్తదానం చేసిన రక్తదాత లింగంపల్లి కిరణ్ కుమార్, (బ్లడ్ మాన్). మధు. ప్రేమ్. బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి రవీందర్, పాల్గొన్నారు. ఈ సంధర్భంగా రక్తదాత మాట్ల బాలరాజుకు పేషంట్ బంధుమిత్రులు, వాత్సల్య ఫౌండేషన్ తరపున అభినందనలు తెలిపారు.

# ఇండో నేపాల్ క్రికెట్ ఛాంపియన్ షిప్ లో కప్ గెలిచిన జే.ఎం.జే విద్యార్థులు







ఆలేరు ఫిబ్రవరి 28 (నిజం చెపుతాం) ఇండో నేపాల్ టి - 10 క్రికెట్ ఛాంపియన్ షిప్ లో ఫిబ్రవరి 17 మరియు 18వ తేదీలలో జరిగిన టి - 10 క్రికెట్ లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జే.ఎం.జే ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు పాల్గొని ఇండియా తరుపున ఆడి ఇండో నేపాల్ పై ఘన విజయం సాధించి కప్ మరియు గోల్డ్ మెడల్ సాధించారు.ఇండియా తరుపున ఆడిన విద్యార్థులలో పి.చంద్ర తేజ్, వి.ప్రేమ్ తేజ్ మరియు ఎం.సంతోష్ లు ఉన్నారు.అలాగే బాలికలు వికారాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని విజయం సాధించారు.ఈ కబడ్డి పోటీలో పాల్గొన్న వారిలో ఏ.వేద సంహిత,తహసీన మరియు కే.అనుష లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆ యొక్క పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్.జయ భార్గవి వారికి అభినందనలు తెలియజేసి కప్,మెడల్స్ మరియు సర్టిఫికెట్ల ను ప్రధానం చేశారు.భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు ఎదగాలని,ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయులు మిత్రులు శ్రేయోభిలాషులు బంధువులు వారందరికీ అభినందనలు తెలియజేశారు.

# నేషనల్ సైన్స్ డే వేడుకలో పాల్గొన్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలో తాజ్ పూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు సొంతంగా సైన్స్ కు సంబంధించిన పరికరాలను తయారు చూపించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులను చూస్తుంటే నాకు సంతోషంగా ఉంది, విద్యార్థులు ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం వల్ల వారిలో వున్న నైపుణ్యాన్ని ప్రదర్శించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని,విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రినిటీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం







చౌటుప్పల్,ఫిబ్రవరి 28(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో గల ట్రినిటీ పాఠశాలలో శుక్రవారం రోజున జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి సైన్స్ దినోత్సవం ఘనంగా జరిపారు.ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ సివి రామన్ భారతదేశంలో సైన్స్ విభాగంలో మొట్టమొదట నోబెల్ బహుమతి అందుకున్న వ్యక్తి సివి రామన్,అలాగే భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చి అతని పేరు మీద ఫిబ్రవరి 28 రోజున సైన్స్ దినోత్సవం ప్రకటించింది అన్నారు.అలాగే స్కూల్లో విద్యార్థులు సైన్స్ విభాగంలో వివిధ ప్రయోగాలు చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కెవిబి కృష్ణారావు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరబోయిన మల్లేష్ యాదవ్ ను ఘనంగా సన్మానించిన మోటకొండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు



మోటకొండూరు: ఫిబ్రవరి 28(నిజం చెపుతాం) మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన సిరబోయిన మల్లేష్ యాదవ్ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబరుగా నియమితులైన సందర్భంగా శుక్రవారం రోజు మోటకొండూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మోటకొండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సిరబోయిన మల్లేష్ యాదవ్ ను ఘనంగా సన్మానించి ఆర్థిక శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్,మాజీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్,సేవాదళ్ ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జ్ భూమండ్ల బంగారి యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు రమేష్, మాజీ వార్డు నెంబర్ భూమండ్ల మల్లేష్, సీనియర్ నాయకులు బాల్ద వెంకటేష్,గాజుల వెంకటేష్,వడ్డబోయిన పాండు,జంపాల నాగచందర్,భువనగిరి ఎల్లయ్య,సిరబోయిన వెంకటేష్ యాదవ్,సీస రాములు గౌడ్,రేగు అశోక్,గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ కూతురు జన్మదినం సందర్భంగా పలకలు పంపిణీ




రాజాపేట, ఫిబ్రవరి28 (నిజంచెపుతాం)సామాజిక ఉద్యమకారుడు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ కూతురు ఉద్యమ అలియాస్ ఇవాన్షిక 3వ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పారుపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పలకలు,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో పుట్టినరోజుల పేరిట విచ్చలవిడిగా వృధా ఖర్చు చేసే బదులు పేద వర్గాలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. నా కూతురు జన్మదినం సందర్భంగా వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించిన వివిధ వర్గాల పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి ఆదరాభిమానాలు ఎప్పటికీ కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నేత కడారి శ్రీకాంత్ రెడ్డి, అంగన్వాడి టీచర్ ఆర్. నిర్మల, అంగన్వాడి ఆయా తదితరులు పాల్గొన్నారు

# టీయూడబ్ల్యూజే (ఐజేయు)తంగళ్ళపల్లి మండల ప్రెస్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక





తంగళ్లపల్లి, పిబ్రవరి 28, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఎన్నికలను రైతు వేదిక పక్కన ఉన్న యూత్ క్లబ్ లో ఐజేయు జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా రాష్ట్ర లీగల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ రేగుల దేవేందర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప మహేష్ లు వ్యవహరించారు. ఐజేయు మండల నూతన కమిటీకి ఎన్నికల నిర్వహించగా కార్యవర్గ పదవులకు ఒక్కొక్క నామినేషన్ రావడంతో నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సంధర్భంగా తంగళ్ళపల్లి మండల టియుడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్ట్ యూనియన్ బలోపేతానికి, అభివృద్ధికి, కృషి చేయాలని నూతన పాలకవర్గానికి సూచించారు. జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేస్తూ, సమస్యలపై పోరాటం చేయాలన్నారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని వారు షాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్, రాష్ట్ర లీగల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ రేగుల దేవేందర్, జిల్లా కార్యదర్శి కాంభోజ ముత్యం,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప మహేష్, జర్నలిస్టులు బాలు, ప్రణయ్, సంతోష్, ఎస్ పాల్, మిడిదొడ్డి ప్రశాంత్, గజంకర్ యాదగిరి, సిద్ధోజు ప్రశాంత్, ప్రశాంత్, సుద్దాల శ్రీనివాస్, పరమేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసరస్వతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ దినోత్సవం



తంగళ్లపల్లి, పిబ్రవరి 28, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో గలా శ్రీసరస్వతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా సైన్స్ దినోత్సవము జరుపుకోవడం జరిగింది. అందులో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, చంద్రశేఖర్ వెంకట్రామన్ రామన్ ఎఫెక్ట్ను కనుగొనుడు అందులో భాగంగా సైన్స్ దినోత్సవం భారత దేశమంతటా జరుపు కోవడం జరుగుతుందని, దాన్లో భాగంగా ఇతనికి 1930లో నోబుల్ బహుమతి రావడం జరిగిందని, అంధుకే ఇతనిని ఫిజిక్స్ నిస్టు అని, నోబుల్ బహుమతి పొందిన వారిలో మొదటి ఏషియన్ గా పిలుస్తారని, 1986 నుండి నేషనల్ సైన్స్ డే నిర్వహించడం జరుగుతుందని, సైన్స్ డే నిర్వహించడం మూలంగా విద్యార్థులకు ఆలోచన విధానాన్ని సృజనాత్మకతను వెలికి తీసేయడం జరుగుతుంది సైన్స్ డే సందర్భంగా పాఠశాలలో క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా మొదటి బహుమతి మున్మిత గ్రూప్ టెన్త్ క్లాస్, ద్వితీయ బహుమతి నికిత టెన్త్ క్లాస్, తృతీయ బహుమతి సాత్విక టెన్త్ క్లాస్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపాల్ మాధవి, లతారెడ్డి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ పద్మశ్రీ, సైన్సు ఉపాధ్యాయులు మమత, గిరిజ, బాలరాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఎక్స్పో కార్యక్రమం నిర్వహించిన డీ ఈ ఈ అశోక్ కుమార్




చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా ( నిజం న్యూస్)ఫిబ్రవరి: 28 చిలకలూరిపేట పట్టణం స్థానిక సుబ్బయ్య తోట నందు శ్రీచైతన్య టెక్నో స్కూల్ క్యాంపస్ నందు నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఎక్స్పో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలకలూరిపేట డి.ఈ.ఈ అశోక్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ డేగా జరుపుకోవాలని 1986లో అప్పటి ప్రభుత్వం తొలిసారిగా ప్రకటించింది. ఈ తేదీని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడానికి ప్రాథమిక లక్ష్యం దేశంలోని విద్యార్థులకు సైన్స్ రంగం పట్ల ఆసక్తి కలిగేలా చేయడం.. కొత్త ప్రయోగాల వైపు వాళ్లను ప్రేరేపించడం. అంతేకాదు వారిని సైన్స్ వైపు ఆకర్షించడం, వైజ్ఞానిక విజయాలపై అవగాహన కల్పించడం అన్నారు. అనంతరం విద్యార్థుల ప్రాజెక్ట్స్ స్మార్ట్ సిటీ, డ్యాం, డైజెస్టివ్ సిస్టం హైడ్రో ఎలక్ట్రిసిటీ, బయోగ్యాస్ ప్లాంట్, యానిమల్ హాబిటేషన్స్, ఫుడ్ అండ్ న్యూట్రిషన్ చూసి వారి ప్రతిభను అభినందించారు.విద్యార్థులు ఈ రకమైన ప్రాక్టికల్ నాలెడ్జ్ తో ఎంతో పురోగతిని సాధిస్తారు అని పేర్కొన్నారు.విద్యార్థులను ఈ విధముగా ప్రోత్సహిస్తున్న శ్రీచైతన్య మేనేజ్మెంట్ నీ టీచర్లు నీ పేరెంట్స్ నీ అభినందించారు.అనంతరం పలువురు విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ కోటేశ్వరరావు,పోతురాజు, స్కూల్ మేనేజ్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ప్రత్తిపాటి ఆదేశాలతో మంచినీటి చెరువులను సందర్శించిన : మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

**- పట్టణ ప్రజలకు వేసవి కాలం నీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి:మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని**
**- ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా మరమ్మతులు ఏమైనా ఉంటే వెంటనే చేసుకోవాలి**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఫిబ్రవరి:28చిలకలూరిపేట : రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు అవసరాలకు అనుగుణంగా మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఇచ్చిన ఆదేశాల మేరకు శుక్రవారం నాడు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పార్టీ నాయకులతో కలిసి రెండు మంచినీటి చెరువులను పరిశీలించారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో పట్టణ ప్రజలకు తాగునీటి ఎద్దడి నివారణకు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవతో సాగర్ నుండి విడుదలైన జలాలను, రెండు చెరువులకు నీరు నింపటం జరిగిందని అన్నారు, అయితే వేసవి కాలం అధిక ఉష్ణోగ్రతల కారణంగా నీరు భూమిలో డ్రై అయ్యే అవకాశాలు ఉన్నాయి, కావున పెరిగిన నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొనివీలైనంత ఎక్కువగా మంచి నీటిని పొదుపుగా వాడుకోవాలని పట్టణ ప్రజలను కోరారు, అదే విధంగా గృహ అవసరాలకు మంచినీటి సరఫరా లో ఎటువంటి మార్పులు లేకుండా పట్టణ ప్రజలకు తాగునీటి అవసరాలకు నీటిని కుళాయి ల ద్వారా పంపిణీ చేయాలని శాసన సభ్యులు వారు ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేయాలని అధికారులను కోరారు,అదే విధంగా వ్యాపార వర్గాల వారు కూడా వేసవి కాలంలో తాగునీటిని తాగు నీటి అవసరాల కోసం వాడుకోవాలని మరే ఇతరత్రా కార్యక్రమాలకు వాడుకోకుండ సహకరించాలని కోరారు,ముఖ్యంగా ఇంజనీరింగ్ అధికారులు మంచినీటి సరఫరా లో అంతరాయం కలగకుండా ఏమైనా లీకులు ఏర్పడిన మరమ్మతులు చేయవలసి ఉన్న ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అదే విధంగా శివారు ప్రాంతాల్లో



ప్రజలకు మంచినీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేకంగా దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు , ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి టీ.డి.పి. కరిముల్లా. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, తదితరులు ఉన్నారు

# బ్యాలెట్ బాక్స్ లకు పటిష్టమైన భద్రత కల్పించాలి




**- జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు**
**- %జూచీ% కళాశాలలో బ్యాలెట్ బాక్స్ ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా( నిజం న్యూస్) ఫిబ్రవరి: 28 పల్నాడు జిల్లా: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్ లకు పటిష్టమైన భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. స్థానిక %జూచీ% కళాశాలలో బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి జిల్లాలో పోలింగ్ ప్రక్రియ పూర్తి అయిందని, బ్యాలెట్ బాక్స్ లకు పటిష్టమైన భద్రత కల్పించాలన్నారు. బ్యాలెట్ బాక్స్ ల స్వీకరణ కేంద్రంలోని సిబ్బంది బ్యాలెట్ బాక్స్ ల స్వీకరణ సమయంలో బాక్స్ లకు ఉన్న సీళ్లను నిశితంగా పరిశీలించాలని అనంతరం స్ట్రాంగ్ రూమ్ సిబ్బంది వాటిని నిర్దేశించిన ప్రదేశంలో చేర్చాలన్నారు. బ్యాలెట్ బాక్సులు అందించేందుకు పోలింగ్ స్టేషన్ల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, కౌంటర్లలో సిబ్బంది వారికి కేటాయించిన బ్యాలెట్ బాక్సులను మాత్రమే తీసుకోవాలన్నారు. ఇందుకోసం హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సుల స్వీకరణ కేంద్రంలో సిబ్బందికి అవసరమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, ఆహారం, అల్పాహారాలను ఎప్పటికప్పుడు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# చిలకలూరిపేట పట్టణంలో మున్సిపల్ ప్రాథమిక పాఠశాల యందు సైన్స్ దినోత్సవం

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఫిబ్రవరి: 28 జాతీయ సైన్స్ దినోత్సవంచిలకలూరిపేట పట్టణంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థినీ విద్యార్థులు తయారు చేసిన సైన్స్ మోడల్స్ ప్రదర్శన వాటి గురించి వివరించడం జరిగింది.మానవ మనుగడ లో శాస్త్ర సాంకేతిక అభివృద్ధి.పురోగమన%శీ% వైద్య విద్య విధానం లో అనేక ఆవిష్కరణలు వల్ల మానవ జీవన ప్రమాణాలు పెంపు సాధ్యమైందని అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు చంద్రయాన్ సక్సెస్ చేయడం సాంకేతిక పురోభివృద్ధికి సాధ్యమైంది.మొక్కలు జీవన విధానం. వివిధ వంగడాల తయారీ. హైబ్రిడ్ విధానం లో అనేక ఆవిష్కరణలు వల్ల తక్కువ స్థలం తక్కువ వ్యవధిలో ఎక్కువ దిగుబడి వచ్చే వంగడాలు తయారీ సాధ్యమైందన్నారు.విద్యార్థి దశలోనే శాస్త్రీయం గా పరిశీలించి పరిశోధించి తెలుసుకోమని తెలిపారు. మూఢ నమ్మకాలను నమ్మరాదని వాటిని పారద్రోలే శక్తి అలవర్చుకోవాలని అన్నారు.3,4,5 తరగతుల విద్యార్థులు వారు తయారు చేసిన సైన్స్ మోడల్స్ ప్రదర్శన చేసి వివరించారు. సర్ సి వీ రామన్ ఎఫెక్ట్ కనుగొని ఈ దృగ్విషయం ప్రపంచానికి అందజేసిన రోజు కావున ఈ రోజు సి వి రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు విద్యార్థులు . నివాళులు అర్పించారు వారి జీవిత విశేషాలను వివరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కే




సుధ ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు.ఏ నీలిమ. యన్. ఆంజమ్మ పాల్గొని సైన్స్ ప్రాముఖ్యతని శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి ని వివరించారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 28 :–స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం మరియు భౌతిక, రసాయన శాస్త్ర, ఎలక్ట్రానిక్స్ , కంప్యూటర్ సైన్స్ మరియు జీవశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం 2025 కార్యక్రమం ఘనంగా జరిగింది.సుప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ను కనుగొని “కాంతి” పై పరిశోధన జరిపి 1930లో నోబెల్ బహుమతి అందుకున్నారు. 1986 నుండి ప్రతి ఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా అభ్యసించినప్పుడే పరిపూర్ణ విజ్ఞానవంతులు అవుతారని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి, శ్రీ సత్య సూపర్




స్పెషాలిటీ దంత వైద్యశాల వ్యవస్థాపకులు మరియు ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుండాలని అన్నారు. నూతన ప్రయోగాలను చేసి ఆవిష్కరణలు జరిపేలా ప్రయత్నాలు చేయాలని సామాన్యులకి అవసరమైన ప్రయోగాలు అందించాలని అన్నారు. విద్యార్థులు గొప్ప పరిశోధకులుగా , శాస్త్రవేత్తల రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులను రూపొందించిన విద్యార్థులను ముఖ్య అతిథి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ అభినందించారు. విజేతలకు జ్ఞాపికలను మరియు ప్రశంసాపత్రాలను




అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సైన్స్ విభాగాల అధ్యాపకులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇంచార్జి మూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వి ఎస్ ఎన్ కుమార్ , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తేజేశ్వరరావు ,గౌరిప్రియ,తదితర సైన్స్ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కందుల రమణ గారి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన: ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఫిబ్రవరి:28రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కందుల రమణ పుట్టినరోజు సందర్భంగా, వారి మిత్రమండలి ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి రమణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ మంత్రి,నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు.ఈ కార్యక్రమం పరువు నాయకులు కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# కనీస వేతనాలు, ఒప్పంద జీవోల విడుదలకై మార్చి 6 రాష్ట్ర ధర్నాను జయప్రదం చేద్దాం...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) ఫిబ్రవరి 28: – ఆశ వర్కర్స్ కు కనీసవేతనాలు చెల్లించాలి , ప్రభుత్వ సెలవులు, క్యాజువల్ లీవ్స్, వేతనంతో కూడిన మెటర్నటి లీవ్ , రికార్డ్స్ , వయోపరిమితి 62 కు పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్, మట్టి ఖర్చులు తదితర ఒప్పంద జీవోల కై 2025 మార్చి6 న రాష్ట్ర ధర్నా ను జయప్రదం చెయ్యాలని కోరుతూ స్థానిక సీఐటీయూ ఆఫీస్ నందు ఆశా వర్కర్స్ సమావేశం జరిగింది ఈ సందర్బంగా సంఘం గౌరవ అధ్యక్షులు జి. బేబీ రాణి మాట్లాడుతూ ఆశ వర్కర్స్ సమస్యలపై ప్రభుత్వంతో చర్చలు జరిగి ఒప్పంద కాపీని విడుదల చేసి సంవత్సరం దాటింది. నేటికీ ప్రభుత్వం జీవోలు విడుదల చేయలేదు. పని ఒత్తిడితో అనారోగ్యం పాలౌతున్న ప్పటికి సెలవులు లేవు. ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశా వర్కర్స్ గర్భవతులైతే మేటర్నిటీ లీవ్ లేదు. ఈ సంవత్సర కాలంలో అనేక మంది ఆశ వర్కర్స్ ప్రాణాలు కోల్పోయారు.. పి ఎం జె జె బి వై వర్తింప చేస్తామనీ ప్రభుత్వం చెప్పినా బీమా కంపెనీలకు ప్రిమియం చెల్లించక పోవడంతో భీమా సౌకర్యానికి నోచుకోలేదు. కార్మికులుగా గుర్తించాలని అనేక ఏళ్లుగా పోరాడుతున్న ప్రభుత్వాలు దున్నపోతు మీద వర్షం కురుస్తున్న ట్టు గా ఉండన్నారు ఆశా లను ప్రభుత్వ ఉద్యోగులు వలే 60 సంవత్సరాలకు రిటైర్మెంట్ చేయటం దారుణం అన్నారు . రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వయోపరిమితి 62 కి పెంచినా, ఆశా లకు వర్తింప చేస్తామని చెప్పినా అది నేటికీ అమలుకు నోచుకోలేదు. రిటైర్మెంట్ సౌకర్యం అమలు జరగలేదు. ఆశా వర్కర్స్ చాకిరీని పొగడ్తలతోనే ప్రభుత్వాలు సరిపెడుతున్నాయి. మనం చేస్తున్న పోరాటాలు ప్రభుత్వం చెవికెక్కించుకోవడం లేదు.కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించి వేస్తుందిఅన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడం లేదుఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి ఎన్నికలకు ముందు ఓడ మల్లన్న ఓడ దాటిన తరువాత బోడి మల్లన్న సందంగా మాట్లాడటం నేటి పాలకులకు పరిపాటి అయ్యిందన్నారు వైద్య ఆరోగ్య రంగానికి నిధులు కేటాయింపులు నానాటికి తగ్గుతున్నాయి. ప్రజారోగ్యానికి



భద్రత కరువయ్యిందన్నారు కనీసవేతనాలు , ఒప్పంద జీవోలు అమలుకై ఆశా వర్కర్స్ ఐక్యంగా పోరాడాలి.సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైక మార్గం 2025 మార్చి 6న జరిగే రాష్ట్ర ధర్నాలో ఆశ వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు డిమాండ్స్ 1.కనీస వేతనాలు చెల్లించాలి .3. ఒప్పంద జీవోలని విడుదల చేయాలి. 4. ఏ ఎన్ ఎం శిక్షణ పొందిన వారికి పర్మినెంట్ పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలి. 5. దశలవారీగా ఆశా వర్కర్స్ కు ఏఎన్ఎం శిక్షణ ఇవ్వాలి. సర్టిఫికెట్స్ 7.యూనిఫామ్ సంవత్సర ని కి రెండు జతలు కి అలావెన్స్ ఇవ్వాలి ఈ సమావేశం లో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుకార్యదర్శి నర్ల ఈశ్వరి చంద్రమళ్ళ పద్మా నాయకులు నొక్కు లలితా రాయుడు నాగలక్ష్మి, అంకడి పద్మా వతి, భారతి ప్రియా, లక్ష్మి, అనంతలక్ష్మి, మంగరత్నం తదితరులు పాల్గొన్నారు

# మోడరన్ ప్రైమరీ లో చిట్టి బుర్రలు... గట్టి సైన్స్ ఆవిష్కరణలు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)ఫిబ్రవరి 28..నిజం చెపుతాం న్యూస్... జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ ఆవిష్కరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిట్టి బుర్రలు గట్టి సైన్స్ ఆవిష్కరణలు అన్న చందాన ప్రతి ప్రాజెక్టు ఆసక్తిని రేకెత్తించేలా చిన్నారులు రూపొందించడం విశేషం. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ నందు చిన్నారులు తమ ప్రదర్శనలను చక్కగా వివరించారు. ఈ సందర్భంగా మోడరన్ ఏ బి సి ప్రైమరీ అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ.... ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సివి రామన్ స్ఫూర్తితో చిన్నతనం నుంచి విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రతి సంవత్సరం సైన్స్ డే వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అతి తక్కువ వ్యవధిలో అబ్బురపరిచేలా ప్రాజెక్టుల రూపకల్పన చేసిన విద్యార్థులను, గైడ్ టీచర్లను రమాదేవి అభినందించారు. ఈ కార్యక్రమంలో మోడరన్ ప్రైమరీ స్కూల్ స్టాప్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ...




నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఫిబ్రవరి 28తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం ఇల్లపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారి ద్వారా సమకూర్చబడిన పరీక్షా సామగ్రి ను అనపర్తి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్, రాష్ట్ర యువమోర్చా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణం రాజు విధ్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. శుక్రవారం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ స్ఫేర్ ను సందర్శించి బాల బాలికను అభినందించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడును సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్ధినీ విద్యార్థులు మరియు క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు వాసు, హరి, సాయి, విశ్వేష్, సందీప్, పాల్గొనడం జరిగింది.

# ముగిసిన ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ హాకీ టోర్నమెంట్..

**- విజేతలుగా ఢిల్లీ, ఒడిశా...**




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 28 : కాకినాడలో గత 14 రోజుల నుంచి సాగుతున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్– 2025 పోటీలు శుక్రవారంతో ముగిసాయి కాకినాడలోని జేఎన్టీయూకే గ్రౌండ్లో నిర్వహించిన ఈ పోటీల్లో ఈ హాకీ పోటీల్లో మహిళా విభాగంలో ఒడిశా, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల జట్లు ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజయం సాధించగా పురుషుల విభాగంలో ఢిల్లీ, ఆంధ్ర%ం% తెలంగాణ, హర్యానా జట్లు వరుసగా మూడు స్థానాల్లో విజయం సాధించాయి. ఈ సందర్భంగా గ్రౌండ్లో ముగింపు వేడుకలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు మెమెంటోలను, ట్రోఫీలను అందజేశారు. గెలుపొందిన విజేతలకు కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ భావన, ఈ కార్యక్రమానికి సహకరించిన ఆయా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.

# డాఎం బాబూ రాజేంద్రప్రసాద్‌కు ఘన నివాళి



నిజం న్యూస్ ఫిబ్రవరి 28 భారత ప్రజానీకం యావత్తూ 'బాబూ' అని ప్రేమగా, గౌరవంగా పిలుచుకునే డా? బాబూ రాజేంద్రప్రసాద్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని కొంకుదురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లిపూడి శ్రీనివాస్ అన్నారు. నేడు రాజేంద్ర ప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం ఇంటరాక్టివ్ ప్లాట్ పానెల్ లో ఆయన జీవిత్ర చరిత్రను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి హెచ్.ఎం మాట్లాడుతూ 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం,1941 లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలు శిక్ష అనుభవించడమే కాకుండా స్వాతంత్ర్యోద్యమంలో ఆ ఆయన పాత్ర శ్లాఘనీయమని తెలిపారు. భారత ప్రథమ రాష్ట్ర పతిగా ఎన్నికవడమే కాకుండా రెండవ సారి కూడా ఆ పదవి నలంకరించిన ఏకైక వ్యక్తిగా చరిత్రలో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరరెడ్డి, లక్ష్మణరెడ్డి, అప్పారావు, సుధాకరరెడ్డి, చౌదరి, శిరీష, రాజశేఖర్, కృష్ణ, జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏ.ఎం.జీ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం




చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఫిబ్రవరి: 28జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏ.ఎం.జీ సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి పర్యవేక్షణలో ఏ.ఎం.జీ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థుల చేత సైన్స్ కు సంబంధించి వివిధ రకాల ప్రయోగాలు,ప్రాజెక్టులు, నమూనాల ఆకృతులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంజీ విద్యాసంస్థల ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ రబ్బి పుతిరన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అనంతరం జాతీయ సైన్స్ డే కార్యక్రమంలో భాగంగా 64 రకాల సైన్స్ ప్రదర్శనలలో విద్యార్థులు ప్రదర్శించారు. మంచి ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ ప్రదర్శనలను డి.ఐ.టి.ఐ కాలేజీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు,ఏ.ఎం.జి డిగ్రీ కాలేజీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు,నర్సింగ్ స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె కృపాదానం మరియు సైన్సు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఇ.ఓ ఎల్. చంద్రకళ...


**- ప్రాథమిక పాఠశాల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ జరగడం సంతోషదాయకం.: డీఈవో.**

**- ఎన్.ఉమామహేశ్వరి ని దుశ్శాలువ తో సత్కరించిన డి.ఇ.ఓ.**



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఫిబ్రవరి: 28ఎడ్లపాడు మండలం లోని మైదవోలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ శాస్త్రవేత్త సివి రామన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన సైన్స్ దినోత్సవాన్ని పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్. చంద్రకళ రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ముందుగా సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఆవిష్కరించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు ఉన్న విద్యార్థులంతా సైన్స్ కి సంబంధించిన ప్రయోగాలు, గణితానికి సంబంధించిన చతుర్విధ ప్రక్రియలను 'లెర్నింగ్ బై డూయింగ్' అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని వర్కింగ్ మోడల్స్ తయారు చేశారు. భాగహార యంత్రం, భాషాభాగాలకు సంబంధించిన నమూనాలు (మోడల్స్) , ఒత్తుల బుట్ట, స్థాన విలువలు, కమ్యూనికేషన్ ప్రిపోజిషన్, వాట్సాప్ స్పీచ్,పద్యాల బుట్ట, నీటిని శుభ్రపరచు విధానము, తిథులు, ఇల్లు–రకాలు.. ఇలా ఇంకా కోకరిక్యులర్ విభాగంలో కాఫీ పెయింటింగ్, లో కాస్ట్ తో తయారు చేసిన బ్యాగులు, బుట్టలు, ఫోటో ఫ్రేములు, గ్లాస్ పెయింటింగ్స్ లాంటి కళాఖండాలు కూడా ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలస్థాయిలో ఇటువంటి సైన్స్ ఎగ్జిబిషన్ జరగడం చాలా సంతోషదాయకం అన్నారు. చిన్న చిన్న పిల్లలు చాలా చక్కగా అన్ని ప్రయోగాలను వివరించారని, విద్యార్థులను ఇంతటి ప్రయోజకులుగా తీర్చిదిద్దన పాఠశాల ఉపాధ్యాయుల టీం స్పిరిట్ ని / సమిష్టి ప్రతిభని అభినందించారు. ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు కూడా ఇలా విద్యార్థులను ప్రోత్సహించేలాగా పలు కార్యక్రమాలు నిర్వహించాలని, ఇటువంటి పాఠశాలను ఆదర్శంగా తీసుకోవాలని చెప్తూ పాఠశాలలో అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల కోసం ఎప్పుడూ వినూత్నరీతులలో పాఠాన్ని బోధించే ఉపాధ్యాయురాలు ఎన్. ఉమామహేశ్వరి ని దుశ్శాలువ తో సన్మానించారు. అనంతరంమండల విద్యాశాఖ అధికారిణి ఎం.వి. నాగరత్నం మాట్లాడుతూ ఈ పాఠశాలలోని ఉపాధ్యాయులు నలుగురూ కూడా చాలా చక్కగా పనిచేస్తారని,మండలంలో ఈ పాఠశాల అన్ని విషయాల్లోనూ ముందుంటుందని, విద్యార్థుల కోసం చాలా టి.ఎల్.ఎం ని తయారు చేసి పెట్టుకున్నారని కొనియాడారు. ఐటిసి సంస్థ నుండీ ఎమ్. ఎస్. కే. సురేష్ పాల్గొని విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సొలస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.వి. శ్రీనివాసరావు, ఎడ్లపాడు జడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు విజయభారతి, బోయపాలెం డైట్ నుంచి యోగేశ్వర్ ఇంకా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవి హేమలత, జి సతీష్ కుమార్, ఎన్ ఉమామహేశ్వరి, షేక్ షహనాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# శివ స్వాములకు అన్న ప్రసాదం చేసిన మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్



వేలేరు ఫిబ్రవరి 28(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలంలో మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ దంపతులు గ్రామంలోని శివ స్వాములకు మహా శివరాత్రిని పురస్కరించుకొని ఈ రోజు అన్నప్రసాద వితరణ శ్రీ రుద్ర రామేశ్వర దేవస్థానములో ఏర్పాటు చేయడం జరిగినది అనంతరం సద్దాంహుస్సేన్ మాట్లాడుతూ మహా శివుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగుతూ ఉండాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది.

# ప్రజా సంక్షేమం పట్టని రేవంత్ సర్కార్

**- 6గ్యారంటీలను అమలు చేయాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన**

**-కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై నిలదీయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక**



– ఎం సిపిఐ( యు )డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 28(నిజం న్యూస్ )తెలంగాణలో ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ,తెలంగాణ వ్యాప్తంగా ఎం సిపిఐ( యు) పార్టీ చేపట్టిన తాహాసిల్దార్ కార్యాలయాల ముందు ఆందోళనలో భాగంగా శుక్రవారం రోజు న నర్సంపేట తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ ,ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు , ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు .కేంద్రం , రాష్ట్రంపై చూపిన బడ్జెట్లో వివక్షపై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకువెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు .మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేక అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు . ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రజలను గట్టెక్కించాలని ఆయన కోరారు .లేనిపక్షంలో ఉద్యమాలు తీవ్రతరం అవుతాయని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకుడు కలకోట్ల యాదగిరి ,గుర్రం రవి , గొర్రె సామ్యేల్ , పెండ్యాల యాకయ్య తదితరులు పాల్గొన్నారు .

# నవజాత శిశువుల ఆపద్బాందువు నియోనటల్ అంబులెన్సు

**- శిశువుల సంరక్షణ కోసం అందుబాటులో అనేక సదుపాయాలు.**

**జిల్లా కో ఆర్డినేటర్ బత్తిని మహేష్.**

**- కంబాలపల్లి పి హేచ్ సీ లో అవగాహనా సదస్సు నిర్వహించిన ఈ ఎం టి మహేందర్, పైలట్ వెంకన్న**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28,(నిజం న్యూస్ )నవజాత శిశువుల ఆ ప ద్బా ం ద ు వు నియోనటల్ అంబులెన్సు శిశువుల సంరక్షణ కోసం అందుబాటులో అనేక సదుపాయాలు ఉన్నాయి. దానిని ప్రతి ఒక్కరు ఉపయోగించు కోవాలని అత్యవసర వాహనాల జిల్లా కో ఆర్డినేటర్ బత్తిని మహేష్ అన్నారు. ఈ సందర్భంగా కంబాలపల్లి పి హేచ్ సీ లో అవగాహనా సదస్సు నిర్వహించారు.ఏఎన్ఎంలకు,ఆశా లకు, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ కి క్లుప్తంగా సేవలగురించివివరించారు,ఇందులో భాగంగా పిహెచ్సి నందు సాధారణ కానుపులు జరిగినప్పుడు నవజాత శిశువుల యొక్క ఆరోగ్య చెకప్ కోసము జిల్లా ఆసుపత్రికి తరలించు క్రమంలో ఇట్టి నియోనేటల్ అంబులెన్స్ నుఉపయోగించుకోవలయునని తెలపడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది న్యూయోనటిల్ అంబులెన్స్ మహబూబాబాద్ సిబ్బంది, ఈఎంటి మహేందర్, పైలట్ పప్పుల వెంకన్న పాల్గొనడం జరిగినది.

# గుండెపుడి గ్రామంలో కంఠమహేశ్వర పండుగ సందర్భంగా జలాభిషేకానికి బయలుదేరిన గౌడ కులస్థులు



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 28 నిజం న్యూస్ మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వర స్వామి కల్యాణోత్సవం సందర్భంగా గౌడ కులస్తులు జలబిందెలతో భక్తి శ్రద్ధలతో జలాభిషేకానికి తరలినట్లు గుండెపూడి గ్రామ వాస్తవ్యుడు,గోపా మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ తెలిపారు.భక్తి శ్రద్ధలతో గౌడ కులస్తులు కంఠమహేశ్వర స్వామికి,వనం ఎల్లమ్మ,వనం మైసమ్మ కు పంచామృతాలతో, జలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడపట్ల శ్రీనివాస్,లింగాల మహేందర్,లింగాల శ్రీకాంత్, లింగాల వీరస్వామి,గుండగాని ఉప్పలయ్య,గుండగాని బుచ్చిబాబు,గ్రామ గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మీ భాధ్యతగా ఒక మొక్క నాటండి...

**- పర్యావరణ జాతీయ అవార్డు గ్రహీత. ధైద హర్షిత్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28, (నిజం న్యూస్) మహబూబాబాద్ పట్టణ కేంద్రం లోనీ ఇందిరా నగర్ కు చెందిన ధైద హార్షిత్ పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతుగా మొక్కలు నాటుతున్నాడు. శుక్రవారం సైన్స్ డే సందర్భంగా హెూలి వాడ్స్ స్కూల్ డైరెక్టర్ అనుదీప్ కు.మొక్కలు బహూకరించి శుభాకాంక్షలు తెలిపిన ధైద హర్షిత్. ఈ సందర్భంగా హర్షిత్ మాట్లాడుతూ.నేను నా చిన్న తనం నుంచే మా నాన్న ని ఆదర్శంగా తీసుకొని పర్యావరణ పరిరక్షణ. కోసం కృషి చేస్తున్నానని అన్నారు.మీరు కూడా మీ వంతుగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలుబెల్లి లో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



కొత్తగూడ మండల రిపోర్టర్ ఫిబ్రవరి 28(నిజం న్యూస్ ) ప్రపంచ టైలర్స్డే వేడుకలను వెలుబెల్లి గ్రామం లో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుట్టుమిషన్ రూపకర్త విలియమ్స్ హావే చిత్రపటానికి టైలర్స్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టైలర్ వెంకటేష్ మాట్లాడుతూ ఎన్ని జతల కొత్తబట్టలు కుట్టి ఉంటామో ...లిఎన్ని పెళ్ళిళ్ళకు, పేరంటాలకు కుట్టి సమయానికి అందించామో ...లిమిషన్ తొక్కి తొక్కిన మా నరాలు లాగుతున్న వృత్తి కోసం నిరంతరం పనిచేస్తున్న మేము బట్టలు అందంగా మలచి అందాన్ని పెంచే మా టైలర్ అన్నలు మా బ్రతుకుల చిత్రం ఇంకా మారలేదు.అని వారు అన్నారు నేడు వయసుతో సంబంధం లేకుండా అందరికీ రెడీమేడ్ దుస్తులు అందుబాటులో ఉండేలా ఫ్యాషన్ డ్రెస్ ఉత్పత్తుల పరిశ్రమలు విస్తరించాయి... కొత్త కొత్త డిజైన్లు టీ షర్ట్ జీన్స్ ప్యాంట్లు రకరకాల దుస్తులు మార్కోడ్లు వచ్చాయి. గ్రామంలో నివసించే వారు సైతం స్టైల్ వైపు ఆకర్షితులై రెడ్ మెంట్ పై మక్కువ చూపడంతో టైలర్లకు ఉపాధి కరువవుతుంది.అయినా గుండె ధైర్యంతో ముందుకు సాగుతూ టైలర్ వృత్తిని కొనసాగిస్తున్నాము. టైలర్స్ కు జీవన ఉపాధి కల్పించాలని గవర్నమెంట్ ను కోరుకుంటున్నాము అని వారు అన్నారు.

## నిరుపేదలకు వైద్యం అందించడమే మా లక్ష్యం

**- ప్రిన్సిపాల్ పి. అపర్ణ**



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 28 నిజం చెప్తాతా%శీ% వరంగల్ పర్వతగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అండ్ కళాశాల యందు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల అండ్ పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ డిసిఒ పి అపర్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గురుకులాలకు అందిస్తున్న స్వేచ్ఛమైన రుచికరమైన భోజనం చక్కటి ఆనందకరమైన విద్య పట్ల ఆసక్తి చూపుతున్నారని ప్రవేటు అండ్ కార్పొరేట్ స్థాయిలో పోటీపడి విద్యను అందిస్తున్న ఈ విద్యా సంస్థలలో విద్యార్థులు ఉన్నంత శిఖరాలకు చేరేలా మా ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం చే అనునిత్యం పిల్లలకు విద్య అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు సైన్స్ డే సందర్భంగా విద్యార్థుల్లో సైన్స్ ఎగ్జిబిషన్ తయారు చేసిన వారిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఆరుగురికి ప్రిన్సిపాల్ ప్రైజ్ మనీ అందజేశారు పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వసతి సౌకర్యాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నంత విద్యను అభ్యసించాలని తల్లిదండ్రులు కలలను నిజం చేయాలని విద్యార్థులకు సూచించారు సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు సొంత ఖర్చులతో ప్రథమ ప్రతిభ చూపిన ఆరుగురు విద్యార్థులకు 6 పెన్ పౌచీలు ఎగ్జిబిషన్లో పాల్గొన్న విద్యార్థులకు 90 పెళ్లిలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వైస్ ప్రిన్సిపాల్ స్వాతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం పేరెంట్స్ కమిటీ సభ్యులు మహంకాళి యాదగిరి కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొని సైన్స్ ప్రోగ్రామ్ను విజయవంతం చేయడం జరిగింది విద్యార్థులు మాట్లాడుతూ మా పాఠశాల అండ్ కళాశాల యందు ఏ ప్రోగ్రాం జరిగినా కూడా మా ప్రిన్సిపల్ అపర్ణ మేడం మాకు అన్ని రకాల సహాయ సహకారాలు చేస్తూ విజేతల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేస్తున్నారని విద్యార్థులు అన్నారు. అలాగే పేరెంట్స్ కమిటీ కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతి కార్యక్రమంలో ముందుండి మాకు సహాయ సహకారాలు బహుమతులు అందజేయడం జరుగుతుంది అన్నారు

# మానుకోట ఆస్పత్రిలో కాన్పు సర్టిఫికేట్ల కష్టాలు

**- జనన ధృవీకరణలకు అష్ట కష్టాలు**
**- ఇష్టానుసారంగా వ్యవహరిస్తు్న సిబ్బంది**
**- ప్రభుత్వ ఆస్పత్రిలో కొరవడిన పర్యవేక్షణ**
**- తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న ఆస్పత్రి సిబ్బంది**
**- జనన ధృవీకరణ నమోదులో తప్పుల తడక**
**- సరైన వివరాలు నమోదు చేయకపోవడంతో ఇక్కట్లు**
**- వివరాలు ఎంట్రీలో కొట్టొస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం**
**- ఇంటి పేరు, తల్లి తండ్రిల పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్స్**
**- మిస్టేక్స్ సరి చేసుకునేందుకు లాయర్ అఫిడవిట్లు**
**- అడ్వకేట్ అఫిడవిట్లు, ఆన్లైన్ నమోదులో వందల్లో ఖర్చులు**
**- ఆస్పత్రి చూట్టూ పడిగాపులు కాస్తున్న బాధితులు**
**- పర్యవేక్షణ లోపం, అధికారుల**

### అసమర్థతనమే ప్రధానకారణం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28, (నిజం న్యూస్)మహబూబాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోబర్త్ సర్టిఫికెట్స్ కొరకు ఇటీవల అనేక ఇక్కట్లు తలెత్తుతున్నాయి. వివరాలు సరిగ్గా ఉన్నవారికి ఎలాంటి రిస్క్ లేదు. కానీ వివరాలు సరిగ్గా నమోదు కానీ వారికే కొద్దిమంది అసమర్థతనం వల్ల ఇబ్బందులుతలెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పు చేయించుకోవడం ఒక ఎత్తు అయితే.. కాన్పు ధృవపత్రం తీసుకోవడం మరో ఎత్తుగా మారింది. నెలల తరబడి ఆస్పత్రి చుట్టూ తిప్పించుకుంటూ బాధితుల ఉసురుపోసుకుంటున్నారు అధికారులు. ఒక బర్త్ సర్టిఫికేట్ తీసుకోవాలంటే బాధితులు అరిగోసలు పడుతున్న ఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది.మానుకోట ఏరియా ఆస్పత్రిలో జనన ధృవీకరణ నమోదులో సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. కాన్పు కోసం వచ్చిన కుటుంబాలకు డెలివరీ వరకు బాగానే చేసిన వారి వివరాల నమోదులో మాత్రం జాప్యం చేస్తున్నారు. నిర్లక్ష్య ధోరణితో తూతూ మంత్రంగా వివరాలు ఎంట్రీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో కాన్పు అనంతరం ఆస్పత్రిలో డెలవరీకి సంబంధించిన వివరాలు తీసుకోవడానికి వచ్చే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తల్లిదండ్రుల పేర్ల నమోదులో స్పెల్లింగ్ మిస్టేక్స్ ఉంటుండగా.. ఆ ధృవపత్రం ఇవ్వడంలో కూడా అలసత్వం వహిస్తున్నారు. ఈ కారణంగా.. ఆస్పత్రికి వచ్చిన బాధితులు గంటల తరబడి వేచి ఉండటం, రోజుల తరబడి ఆస్పత్రిచుట్టూతిరుగుతున్నారు. ఇంతటితో సమస్య సద్దుమణిగిందా అంటే.. లేదు.ఆస్పత్రిలో సిబ్బంది నమోదు చేసిన తప్పుడు వివరాలతోనే సర్టిఫికేట్ ఇవ్వడం కారణంగా.. దాన్ని సరి చేసుకునేందుకు లాయర్ అఫిడవిట్ తీసుకోవాల్సి వస్తుంది. ఈ అఫిడవిట్లకు వందల్లోనే ఖర్చవుతోంది. అడ్వకేట్ అఫిడవిట్ అనంతరం.. వెళ్లి మీసేవలో అప్లయ్ చేసుకొని



స్థానిక మున్సిపాలిటీలో సబ్మిట్ చేయడం జరుగుతోంది. ఈ తతంగం మొత్తం పూర్తవ్వడానికి బాధితులు రోజుల తరబడి వేచిచూడాల్సిన దుస్తితి నెలకొంది. కేవలం ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తప్పుడు రికార్డులు నమోదు చేయడమే ప్రధాన కారణం. అలసత్వం వహిస్తూ బాధితులకు వెంటనే కాన్పు సర్టిఫికేట్లు ఇవ్వకపోవడంతో పడిగాపులు కాస్తున్నారు. దీన్ని జిల్లా వైద్యాధికారి కానీ జిల్లా ఉన్నతాధికారులు కానీ పట్టించుకోకపోవడం, పర్యవేక్షణ లోపించడం కారణంగా.. బాధ్యతలను మరిచి ఆస్పత్రి నిర్వహకులు, సిబ్బంది వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తు్తురు.ఆస్పత్రిలో చేరింది మొదలు.. సరైన వివరాలు నమోదు చేసుకొని పేషెంట్ డిశ్చార్జ్ అయ్యేరోజే కాన్పు సర్టిఫికేట్ ఇస్తే.. పిల్లల జనన ధృవపత్రాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవు. ఈ పద్ధతిని ఆస్పత్రి సిబ్బంది పెడచెవిన పెట్టిన కారణంగా కొత్త ఇక్కట్లు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా.. ఆస్పత్రిలో చేరిన రోజు నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకే.. బాధితులకు జనన ధృవపత్రాలు అందజేయాలని బాధితులు కోరుతున్నారు.

# పెంకు కార్మికుల మెరుగైన వేతనానికై పోరాడుదాం...

**- ఎస్.కె,మదారు, తెలంగాణ టైలు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28,( నిజం న్యూస్) పెంకు కార్మికుల వేతనం ఒప్పందానికై యజమానులు అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ. తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ , రాష్ట్ర కమిటీ సమ్మె నోటీసును ఈనెల పదవ తారీఖున యజమానులకు ఇవ్వడం జరిగింది. అయినా పెంకు పరిశ్రమ యజమానులు కార్మికుల వేతన ఒప్పందంకై ముందుకు రానందున ఈ సమ్మె నోటీసు కాఫీని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కి ఏసీఎల్ మహబూబాబాద్ కి,ఏ ఎల్ ఓ మహబూబాబాద్ కి, ఆర్డిఓ మహబూబాబాద్ కి, నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కె మదార్, మాట్లాడుతూ. 2024 డిసెంబర్ 31 తో కార్మికుల వేతన ఒప్పందం ముగిసింది. 2025 జనవరి 1 నుండి పెంకుల నూతన వేతన ఒప్పందం జరగాల్సి ఉంది. జమానులతో ఐదు దఫాలుగా యూనియన్ చర్చలు జరిపింది. అయినా పెంకు పరిశ్రమ యజమానులు కార్మికుల వేతన ఒప్పందానికై సరైన రీతిలో స్పందించకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో యజమానులకు యూనియన్ సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగినది అయినా యజమానుల వైపు నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఈ రోజున జిల్లా కలెక్టర్ కి సంబంధిత కార్మిక శాఖ అధికారులకు సమ్మె నోటీస్ కాఫీని ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా పెంకు పరిశ్రమ యజమానులు వెంటనే స్పందించి పెంకు కార్మికుల మెరుగైన వేతన ఒప్పందానికై ముందుకు రావాలని ఆయన కోరారు. లేనియెడలో సమ్మెలోకి వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు దుర్గాప్రసాద్,



తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు బి లింగ్య, నాయకులు భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హాల్ టికెట్ పేరిట దోపిడి. ప్రైవేట్ కళాశాలల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవా లి. పిడిఎస్యు డిమాండ్..

**- ప్రైవేట్ కళాశాలల అక్రమ అడ్మిషన్ల పై దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి.**
**- హాల్ టికెట్ కోసం డబ్బులు వసూలు చేయడం పూర్తిగా నిలిపివేయాలి.**
**- ఇప్పటికే హాల్ టికెట్ కోసం ఫీజు కట్టిన విద్యార్థులకు ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలి.**
**- ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలి.**
**- అక్రమాలకు పాల్పడిన కళాశాలల అనుమతులను రద్దు చేయాలి.**
**- డీఐఈఓ వెంటనే రంగంలోకి దిగి కళాశాలలపై తనిఖీలు చేపట్టాలి.**

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28,( నిజం న్యూస్) హాల్ టికెట్లు విషయంలో విద్యార్థుల దగ్గర దోపిడి కి పాల్పడుతున్న కళాశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్సి జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ దేవేందర్ మాట్లాడుతూ. విద్యార్థుల భవిష్యత్తును తాకట్టుపెట్టేలా కొన్ని ప్రైవేట్ కళాశాలలు వ్యవహరిస్తున్న తీరు భయానకంగా మారుతోంది. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని, ఉచిత విద్య పేరుతో మోసపూరిత%శ్రీ% వ్యూహాలు రచిస్తున్న కళాశాల యాజమాన్యాలు, పరీక్ష సమయం వచ్చినప్పుడు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మండిపడ్డారు."ఫ్రీ ఎడ్యుకేషన్" పేరుతో విద్యార్థులను మోసంపదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల వద్దకు ప్రైవేట్ కళాశాల ప్రతినిధులు వెళ్లి, "ప్రభుత్వ పాఠశాలల తరహాలో ఉచిత విద్య" అందిస్తామని ఆశ చూపిస్తూ, వారి ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, ఓటీపీ తీసుకుని అడ్మిషన్లునమోదుచేసుకుంటున్నారు. ఈ ప్రక్రియ ద్వారా, ప్రభుత్వ రీయింబర్స్మెంట్ పొందేందుకు కళాశాలలు మార్గం సుగమం చేసుకుంటున్నాయిఅయితే, అసలు ఆట మొదలయ్యేది పరీక్ష సమయం దగ్గరపడిన తర్వాతే. అప్పటివరకు ఉచిత విద్య ఇచ్చినట్లు నటించిన కళాశాల%జూ% యాజమాన్యాలు, పరీక్ష సమయానికి హాల్ టికెట్ ఫీజు చెల్లించాలని ఒత్తిడి మొదలు పెడతాయి. "మీరు ఫీజు కట్టకపోతే హాల్ టికెట్ రాదు", "ఫీజు కడితేనే మీకు హాల్ టికెట్ అందజేస్తాం" అంటూ బెదిరింపులకు దిగుతాయి. దీనివల్ల పేద విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. హాల్ టికెట్ పేరిట అక్రమ దోపిడీ %-% విద్యార్థుల హక్కులకు ముప్పుఈ అక్రమాలను ఖండించిన పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, "విద్యార్థుల హక్కులను కాలరాస్తూ ప్రైవేట్ కళాశాల యజమానులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న తీరు తీవ్రంగాఖండించదగినది. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే విధంగా వ్యవహరిస్తున్న ఈ దోపిడీని తక్షణమే అరికట్టాలి" అని డిమాండ్ చేశారుప్రైవేట్ కళాశాలల అక్రమాలపై తక్షణమే ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకోవాలని,




లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, విద్యా శాఖ కార్యాలయాల ముట్టడి సహా తీవ్ర ఆందోళనలు నిర్వహిస్తామని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ హెచ్చరించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థుల తో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ హెచ్చరించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం %-% ప్రభుత్వమే ముందుకు రావాలి!ప్రభుత్వం ఈ అంశాన్ని తక్షణమే ప్రాధాన్యతగా తీసుకుని, ప్రైవేట్ కళాశాలల అక్రమాలను అరికట్టేందుకు కఠిన చట్టాలను అమలు చేయాలి. విద్య అనేది లాభాల కోసం చేయాల్సిన వ్యాపారం కాదు, ఇది ప్రాథమిక హక్కు! విద్యార్థుల హక్కులను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. తక్షణమే విద్యార్థుల దగ్గర తీసుకున్న డబ్బులను విద్యార్థులకు ఇప్పించాలి డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఎటువంటి భయభ్రాంతులకు గురి చేయొద్దని డిమాండ్ చేశారు. ఎగ్జామ్ సెంటర్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు.

# చర్లపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవం

తొర్రూరు ఫిబ్రవరి 28(నిజం చెప్పుతాం) చర్లపాలెం ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సివి రామన్ కి పూలమాలవేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు తనుజ మేడం మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి మానవుడు సైన్సును ఉపయోగించుకోవడం జరుగుతుందని, సైన్స్ పట్ల విద్యార్థులందరూ ఆసక్తి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే దేశం శాస్త్రీయంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు .ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ కార్యక్రమాలను క్విజ్, రంగోలి, పెయింటింగ్ ,ఉపన్యాసం పోటీలను నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు జయపాల్ రెడ్డి, కృష్ణ , యాకూబ్ అలీ,ఉపేందర్ రెడ్డి, స్వర్ణలత, మల్లయ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు వైద్యం అందించడమే మా లక్ష్యం

**- డాక్టర్. సురేందర్ నాయక్**




తొర్రూరు ఫిబ్రవరి 28(నిజం చెప్పుతాం)మహబూబాబాద్ జిల్లాతొర్రూర్ మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన శాంతమ్మ కొద్ది రోజుల క్రితం కడుపు నొప్పితో తొర్రూర్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చేరింది. అక్కడే డాక్టర్ స్పందిస్తూ ఆమెకి చికిత్స అందించే ఉద్దేశంతో ఆమెను స్కానింగ్ కి పంపించగా రిపోర్టులో ఎలాంటి లక్షణాలు లేకపోవడంతో ఆపరేషన్ చేస్తుండగా కంతిని గుర్తించి డాక్టర్ కంతిని తొలగించకుండా కేవలం అపెండెక్స్ పేగును మాత్రమే తొలగించడం జరిగింది. ఒకవేళ కంతిని తొలగించినచో పేషెంట్ కు ప్రాణాపాయం ఉంటుందనే ఉద్దేశంతో కంతిని తొలగించకుండా కుట్లు వేసి ఆపరేషన్ పూర్తి చేయడం జరిగింది. తదుపరి వైద్య పరీక్షల నిమిత్తం హనుమకొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించడం జరిగిందని తెలిపారు. సందర్భంగా డాక్టర్ సురేందర్ నాయక్ మాట్లాడుతూ నిరుపేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందజేసే ఉద్దేశంతో ముందుకు వెళ్తుంటే కొంతమంది జర్నలిస్టులు,యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు హాస్పిటల్ నిర్వాహకులపై దౌర్జన్యానికి దిగి మమ్మల్ని మానసిక వేధింపులకు గురి చేస్తున్నారని,అదేవిధంగా డాక్టర్లను రాక్షస డాక్టర్స్ కించపరుస్తూ అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తూ నిజాలు రాయకుండా కల్పితాలు రాసి హాస్పిటల్ యొక్క పేరును,మా పేరును డ్యామేజ్ చేసే విధంగా వార్తలు రాయడం సమంజసం కాదని పేర్కొంటూ ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని వార్తలు రాయాలని సూచించారు. లేనియెడల ఈ వార్త కథనంపై ఎంత దూరం వెళ్లడానికైనా వెనకాడమని అన్నారు.

# నూతన శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణ లో యువత గ్లోబల్ లీడర్ గా ఎదగాలి

**- డఫ్ఫోడిల్స్ విద్యసంస్థల చైర్మన్ చింతల నరేందర్**

**- డఫ్ఫోడిల్స్ హై స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ డే ఉత్సవాలు నిర్వహించిన ప్రిన్సిపల్ జుబేద ఖాన్**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 28(నిజం న్యూస్ ) నూతన శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలో యువత విద్యార్థులు గ్లోబల్ లీడర్గా ఎదగాలని డఫ్ఫోడిల్స్ విద్యసంస్థల చైర్మన్ చింతల నరేందర్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని డఫ్ఫోడిల్స్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ డే వ్యరన్కరించుకొని ఎాం.ు శాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నూతన పరిజ్ఞానంతో కొత్త విషయాలను ఆవిష్కరించాలన్నారు. విద్యార్థులు సైన్స్ పట్ల మరింత ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఎగ్జిబిట్లను తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ జుబేదా ఖాన్,ఉపాధ్యాయ ఉపాధ్యాయునీలు. విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానాల్లో ప్రజల చెంతకే వైద్యం



తొర్రూరు ఫిబ్రవరి 28(నిజం చెప్పుతాం) పల్లె దవాఖానాల్లో ప్రజల చెంతకే వైద్యం అందుబాటులోకి వచ్చిందని వెలికట్ట పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ ఫాతిమా ఫరా తెలిపారు. శుక్రవారం మండలంలోని వెలికట్ట పల్లె దవాఖానలో 12 రకాల వైద్య సేవలపై వైద్యురాలు ఫాతిమా స్థానికులకు అవగాహన కల్పించారు. స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఔషధాలు, మందులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పల్లె దవాఖానాల్లో 12 రకాల వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ప్రతి ఉప కేంద్రాన్ని పల్లె దవాఖానాగా మార్చడం వల్ల ప్రభుత్వం వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. గర్భిణీలు, పిల్లలకు బుధ, శనివారాల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, బిపి, షుగర్ ఇక్కడే పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారన్నారు. నవజాత శిశు వులకు, కౌమార వయసు పిల్లలకు,వృద్ధులకు ప్రత్యేక సేవలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వడ్లకొండ వెంకట సాయిలు, ఆశా కార్యకర్తలు జ్యోతి,మాధవి, మైబా, స్థానికులు పాల్గొన్నారు.

# లేబర్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచితముగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడును

**- సీ ఎస్ సీ హెల్త్ కేర్ డివిజన్ మేనేజర్ వద్ది హరీష్**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 28(నిజం న్యూస్ )నర్సంపేట పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ శాఖ (లేబర్ డిపార్ట్మెంట్) వారి నేతృత్వంలో సి.ఎస్. సి హెల్త్ కేర్ అండ్ వెల్నెస్ సర్వీసెస్ వారు నర్సంపేట స్థానిక బొంద బడి,మోడల్ స్కూల్ మల్లపల్లి క్రాస్ రోడ్ నందు ఆదివారం 02' మార్చి 2025రోజున ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు సీ ఎస్ సీ హెల్త్ కేర్ డివిజన్ మేనేజర్ వద్ది హరీష్ తెలిపారు, అనంతరం ఆయన మాట్లాడుతు, పట్టణం/గ్రామాలలో లేబర్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ బీపీ,షుగర్,థైరాయిడ్,లివర్,కిడ్నీ, కాల్షియమ్, యురిక్ యాసిడ్ (కీళ్లనొప్పులు), రక్త మూత్ర పరీక్షలు,అన్ని రకాల వైరస్ టెస్ట్ మొదలగు 130 రకాల వైద్య ఆరోగ్య పరీక్షలు ఉచితముగా నిర్వహించి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ఉండే హెల్త్ స్క్రీనింగ్ కార్డు అందచేయబడును అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ఆదివారం 02మార్చి ,ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నర్సంపేట పట్టణం లోని బొంద బడి ఆవరణంలో నిర్వచించడం జరుగుతోంది, కావున లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు మీ ఆధార్ కార్డు మరియు లేబర్ కార్డు తీసుకువచ్చే ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని అన్నారు. ఒక వేల మీకు లేబర్ కార్డు ఉండి సమయానికి అందుబాటులో లేకపోతే ఆధార్ కార్డు ద్వారా కూడా ఈ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవచ్చు అని తెలిపారు.

# చిన్న చిన్న భూ తాగదాలను తక్షణమే పరిష్కరిస్తాం బిజినపల్లి ఎస్సై




నాగర్ కర్నూల్ రిపోర్టర్ 28(నిజంచెపుతాం) నేటి నుంచి మార్చ్ 8వ తేదీ వరకు నేష్నల్ లోక్ ఆధాలాత్ నాగర్ కర్నూల్ కోర్ట్ ఆవరణ లో అందుబాటులో ఉంటుంది. ఇటీ లోక్ ఆధాలాత్ క్యాంపు నందు. చిన్న చిన్న భూత్తగాదాలు అంటే భూమి గెట్టు పంచాయితీలు, భార్య,భర్త ల పై పెట్టిన కేసులు, మరియు రోడు ఆక్సిడెంట్లు, అన్ని చిన్న చిన్న రకాల పంచాతులు తక్షణమే పరీక్షించబడును అని. బిజినపల్లి ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు బిజినపల్లి కోర్ట్ కానిస్టేబుల్ చిన్ను నాయక్ ను 9440170050 సప్రదించండి.

# బైండోవర్ ఉల్లంఘన ఇద్దరికిలక్ష రూపాయల జరిమానా

గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 28 నిజం చెబుతాం గూడూరు మండలం కేసముద్రం మండలంలోని గిర్ని తండాకు చెందిన బానోతు పద్మ అనే మహిళకు అలాగే అమీనాపూర్ కు చెందిన ఆంగోతు జ్యోతి అనే మహిళకు తహసిల్దార్ శ్రీ %%. దామోదర్ గారు చెరో యాబై వేల రూపాయలు జరిమానా విధించడంతో, బానోతు పద్మ, ఆంగోతు జ్యోతి లు చెరో యాబై వేల రూపాయలు (మొత్తంగా లక్ష రూపాయలు)చెల్లించడం జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కేసముద్రం మండలం గిర్ని తండకు చెందిన బానోతు పద్మ అనే మహిళను గతంలో నాటు సారా కేసులలో ముద్దాయిగా ఉండడంతో ఆమెను కేసముద్రం తహసిల్దార్ టి దామోదర్ గారి ముందు తేదీ 23-05-2024 న బైండోవర్ చేయటం జరిగింది. అయితే సదరు బానోతు పద్మ మళ్లీ 30-08-2024 న నాటు సారాయి అమ్ముతూ పట్టు పడడం జరిగింది. అలాగే కేసముద్రం మండలం అమీనాపూర్ కు చెందిన ఆంగోతు జ్యోతి అనే మహిళ కూడా గతంలో నాటు సారా కేసులలో ముద్దాయిగా ఉండటంతో, ఆమెను కేసముద్రం తహసిల్దార్ టి దామోదర్ ముందు తేది 29-04-2024 న బైండోవర్ చేయడం జరిగింది అయితే సదరు ఆంగోతి జ్యోతి మళ్లీ తేదీ 22-07-2024 న నాటు సారాయి అమ్ముతూ పట్టు పడటం జరిగింది. అయితే బైండోవర్ నియమాలను ఉల్లంఘిస్తూ మళ్లీ నాటు సారా అమ్ముతూ పట్టుబడడంతో, బైండోవర్ నియమాలను పాటించడం లేదని, ఉల్లంఘన నియమాల కింద సదరు బానోత్ పద్మ మరియు ఆంగోతు జ్యోతి లను కేసముద్రం తహసిల్దార్ టి దామోదర్ ముందు ఈ రోజు ప్రవేశపెట్టగా వారు, సదరు మహిళలకు చేరో యాబై వేల రూపాయల జరిమానా విధించడం తో బానోతు పద్మ మరియు ఆంగోతు జ్యోతిలు చేరోయాబై వేల రూపాయల జరిమానా ను ప్రభుత్వ మునకు చాలన్ ద్వారా చెల్లించటం జరిగిందని గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతితెలిపారు. ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శ్రీ కమలహాసన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర మరియు ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తున్నాము. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎక్స్చేంజ్ సీఐ భిక్షపతి ఎక్సైజ్ ఎస్సై శీలం





రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్, యుగంధర్, నరేష్, వెంకన్న, బాలకృష్ణ, దేవేందర్, కిషోర్, సాయిరాం, గద్దర్ లు పాల్గొన్నారు.

# చక్కృతండాకు కదిలిన అధికార యంత్రాంగం..

**-యుద్ధ ప్రాతిపదికన మిషన్ భగీరథ మరమ్మతు పనులు**

**- మీడియా కథనాలకు స్పందించిన అధికారులు**





గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 28 నిజం చెబుతాం గూడూరు మండలంలోని చక్కృతండాకు శుక్రవారం మండల, జిల్లా స్థాయి అధికార యంత్రాంగం కదిలివచ్చింది. 'చక్కృతండాలో తాగునీటి, 'తాగునీటి కోసం తల్లాడిల్లుతున్న తండాచక్కృతండాకు మంచి నీటి కష్టాలు' అనే శీర్షికన మీడియాలో ప్రచురితమైన కథనాలకు స్పందన లభించింది. తక్షణమే యుద్ధ ప్రాతిపాదికన మిషన్ భగీరథ గేట్ వాల్ వద్ద మరమ్మతు పనులు చేయించారు. శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ, కృష్ణారెడ్డి, ఎంపీడీఓ వీరస్వామి తండాను సందర్శించారు. దగ్గరుండి మరమ్మతు పనులు చేయించారు. అలాగే తండాలో ఉన్న ట్యాంక్ ను పరిశీలించారు. వెంటనే ట్యాంక్ను వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నల్లాల బావి నుంచి ప్రత్యామ్నాయంగా నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. పైపులైన్ లికేజీని పరిశీలిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా డీపీఓ హరిప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామంలోని యువత సహకరించాలని, నీటిని వృథా పోనివ్వకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యానారాయణ, మిషన్ భగీరథ ఏఈ సతీశ్, ఇంట్రా ఏఈ దినేశ్, పంచాయతీ కార్యదర్శి నిషా, జీపీ సిబ్బంది వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించి సమస్యలు పరిష్కరించాలి

**- డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేత**



తొర్రూరు ఫిబ్రవరి 28 (నిజం చెప్పుతాం)ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు తమ బకాయిలు చెల్లించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిపో మేనేజర్ పద్మావతి కి పలు బకాయిల వివరాలతో వినతి పత్రం అందజేశారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు గట్టు ప్రభాకర్,జి.రాంచంద్రయ్య, సోమన్న లు మాట్లాడుతూ డిపో లో సుమారు 130 మందికి పైగా ఉన్నారని వీరికి 2017 నుండి పి ఆర్ సి, సవరించిన ఆర్ పి సి, ఈ. ఎల్, గ్రట్యూవిటి,టీ. ఎస్. సి ఎరియర్స్ తదితర బకాయిలు ఒక్కొక్కరికి వారి వారి పే స్కేల్ కు అనుగుణంగా సుమారు లక్ష రూపాయల నుండి రెండు లక్షల వరకు బకాయిలు ఉన్నాయని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని వెంటనే చెల్లింపులు జరిగేలా చూడాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి వెంకన్న, కార్యదర్శిగా గూడెల్లి రామచంద్రయ్య, కోశాధికారిగా కె.వి స్వామి, ముఖ్య సలహాదారులుగా సిహెచ్ వెంకన్న, డివి స్వామి ఎన్నుకోబడ్డారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి నన్నపనేని రాజు, జి ఆర్ చంద్రయ్య, వెంకన్న, గట్టు ప్రభాకర్, దీకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## శాంతి ఐరన్ హార్డ్‌వేర్ షాపును ప్రారంభించిన గుడిపూడి నవీన్ రావు



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 28 నిజం న్యూస్ ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. శుక్రవారం పురపాలక సంఘం పరిధిలోని బానోతు శాంతి, మల్సూర్ దంపతులు నూతనంగా ఏర్పాటుచేసిన శాంతి ఐరన్ హార్డ్వేర్ షాపును ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

# బిట్స్ లో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఫిబ్రవరి 28: భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో నేషనల్ సైన్స్ డే ను పురస్కరించుకొని విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులందరూ కొత్త కొత్త ఆలోచనలతో ప్రాజెక్టులు తయారుచేసి ప్రదర్శించారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ కుమార్ , తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ భారత శాస్త్రవేత్త ఐన సి.వి. రామన్ గారి చిత్రపటానికి పూలమాల సమర్పించి, జ్యోతి ప్రజ్వలనతో విజ్ఞాన ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భారత భౌతిక శాస్త్రవేత్త సి.వి. రామన్ గారు ఇదే రోజున రామన్ ఎఫెక్ట్ కనుగొన్నందుకు నోబెల్ పురస్కారం స్వీకరించడం జరిగింది. కాబట్టి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 ని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అతని ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ కొత్తకొత్త ఆలోచనలతో కొత్త కొత్త విషయాలు కనుక్కొని భారత అభివృద్ధికి పాటుపడాలని ఆశిస్తూ, ఈ ప్రదర్శనకు విచ్చేసిన గౌరవ తల్లిదండ్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ విజ్ఞాన ప్రదర్శనకు నర్సరీ నుండి మొదలుకొని 9వ తరగతి విద్యార్థుల వరకు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఈ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# వైభవంగా జాతీయ సైన్స్ దినోత్సవం




గోపాల్పేట్ మండల్ రిపోర్టర్ తేదీ 28 శుక్రవారం (నిజం చెబుతాం)జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభోత్సవానికి గౌరవ మండల విద్యాధికారి శ్రీ శ్రీనివాస్ గౌడ్ గారు సి. ఆర్. పి .చంద్రశేఖర్ గారు విచ్చేసి పిల్లలు ప్రదర్శించిన స్టాల్స్ కాంతి విక్షేపణము, న్యూటన్ మూడవ గమన నియమం , శ్వాసక్రియ వర్కింగ్ మోడల్, అగ్నిపర్వతం పేలడం వర్కింగ్ నమూనా, కాంతి వక్రీభవనం, వర్ష మాపనం, మొక్కలు నీటి శోషణ , నీటి ఆదా , నీటి సాంద్రత ప్రయోగం, ధ్వనికి శక్తి ఉందని తెలియజేసే ప్రయోగం, విద్యుత్ శక్తిని యాంత్రిక శక్తిగా మార్చే ప్రయోగం, మండడానికి ఆక్సిజన్ అవసరమని తెలిపే ప్రయోగం, గణిత నమూనాలు, సౌర కుటుంబంను పరిశీలించి వారిని చక్కగా తయారు చేశారని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ మరియు ఉపాధ్యాయుని బృందం వీరమణి, చెన్న పద్మ , సునీత,ప్రవీణ, లక్ష్మి,మహేశ్వరి పాల్గొన్నారు.

# ధర్మసమాజ్ పార్టీ ఏదుల మండల అధ్యక్షుడిగా దొడ్ల నాగరాజు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 28 (నిజం చెపుతాం) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నేడు వనపర్తి జిల్లా, ఏదుల మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా దొడ్ల నాగరాజ్.ప్రధాన కార్యదర్శి అప్పల రమేష్ యాదవ్.ప్రధాన కార్యదర్శి వీరపాగ రాము. ఉపాధ్యక్షులు బుర్ర ముక్కు మధు.కార్యదర్శి బంకల కృష్ణరాజు, గార్లతో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. దొడ్ల నాగరాజు మాట్లాడుతూ 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలు తమ రాజ్యాన్ని వదిలిపెట్టి, 10 శాతం ఉన్నా అగ్రవర్ణాల పార్టీల ముందు మోకరిల్లుతున్నారు , దాని తిప్పి కొట్టి తెలంగాణ గడ్డమీద బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యము కై ధర్మ సమాజ్ పార్టీ పోరాడుతుంది అన్నారు...ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బంకల ఎల్లయ్య, తుర్కదిన్నె, చెన్నారం, చీర్కపల్లి, ఏదుల గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# యువత శారీరకంగా దృఢంగా ఉండాలి...




**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**

– శ్యామ్ ఫిట్నెస్ జిమ్ నీ ప్రారంభించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ

భద్రాచలం ఫిబ్రవరి 28 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:యువత శారీరకంగా దృఢంగా ఉండేందుకు ఖచ్చితంగా ప్రతిరోజు వ్యాయామం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని సీతారామ ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్యామ్ ఫిట్నెస్ జిమ్ సెంటర్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవనశైలిలో శారీరక ఫిట్నెస్ ఎంతో అవసరమని స్పష్టం చేశారు. వ్యాయామం ద్వారా ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం మానసిక దృఢత్వం పెరుగుతుందని ఆహారపు అలవాట్లు కూడా మారతాయని ఆయన అభిప్రాయపడ్డారు. మనం తినే ఆహారం జంక్ ఫుడ్ తో పాటు శారీరక శ్రమ లేని ఫలితంగా ఎక్కువ మందిలో ఉపకాయ బీపీ షుగర్ వస్తున్నాయని వాటి నియంత్రించాలంటే కచ్చితంగా శారీరక వ్యాయామం అవసరమని స్పష్టం చేశారు. ఖచ్చితంగా ప్రతి ఒక్కరు ఉదయం సాయంత్రం వ్యాయామానికి కనీసం ఒక గంట సమయనైన కేటాయించాలని కోరారు. ఇదే సందర్భంలో జిమ్ చేసే సందర్భంలో ఖచ్చితంగా ట్రైనర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని కోరారు. ఈ ప్రాంత వాసులకి అందుబాటులో అధునాతనమైన ఫిట్నెస్ సెంటర్ ని ప్రారంభించినందుకు నిర్వాకుడైన శ్యామ్ ని ఎస్పి రోహిత్ రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రమేష్ బాబు ఎస్ఐ మధు ప్రసాద్ తో పాటు పవర్ బాయ్స్ యూత్ అధ్యక్షులు వల్లెపు ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి.**
**- ప్రశ్నా పత్రాల తరలింపు పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలి.**
**- పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదు.**
**- మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ చేసుకుంటే రుసుములో 25% రాయితీ.**
**- సబ్ రిజిస్టర్ లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి.**
**- ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్.**






స్టేట్ బ్యూరో, ఫిబ్రవరి 28, (నిజం న్యూస్)ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ )కె. వీరబ్రహ్మాచారి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.ఇంటర్ పరీక్షల పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు జిల్లాకు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, సండే పంపు లోపల జిరాక్స్ షాపులను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడపాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ – 2020 క్రింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధికరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుము లో 25% మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్దీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి మదర్, తొర్రూరు ఆర్డీవోలు జి గణేష్, డిపిఓ హరిప్రసాద్, డిఇఓ రవీందర్ రెడ్డి, మహబూబాబాద్, తొర్రూరు, డోర్నకల్, మరిపెడ , మున్సిపల్ కమిషనర్లు ఎం రవీందర్, పి.శాంతికుమార్, ఉదయ్, నరేష్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 28 (నిజం చెపుతాం)మార్చి 2వ తేదీన ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా పర్యటనను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జడ్పి సిఇఓ యాదయ్య, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి కే.డి.ఆర్. పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుచున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు.బహిరంగ సభకు వచ్చే అతి ప్రముఖులు, రాష్ట్ర స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు అవసరమైన వసతులు పకడ్బందీగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు కలక్టర్ వెంట ఉన్నారు .

# సీఎం పర్యటన సందర్భంగా హెలిప్యాడ్,పబ్లిక్ మీటింగ్ స్థలాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 28 (నిజం చెపుతాం) రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మార్చి నెల 2న వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ ,శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు.వనపర్తి జిల్లాకేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో హెలిప్యాడ్, బహిరంగ సభ,ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో బాలుర పాఠశాల వివిధ కార్యాలయాలను మార్చి నెల 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు మరియు పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలాకు వస్తున్న దృష్ట్యా వనపర్తి కేంద్రంలో హెలీప్యాడ్, పార్కింగ్, బారికేడింగ్,ఏర్పాట్లను శుక్రవారం రోజు ఉదయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్,జిల్లా పోలీసు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారుసిఎం,పర్యటన సజావుగా జరిగేలా శాఖ పరంగా పటిష్ట భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని సూచించారు.విఐపి, ప్రజా ప్రతినిధులకు వేరు వేరుగా పార్కింగ్ కు అనువైన స్థలాన్ని గుర్తించాలని తెలిపారు. బహిరంగ సభకు దూరంగా ప్రజా ప్రతినిధులు, అధికారులకు పార్కింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు.వాహనాల మూవ్మెంట్ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలనిఅవసరమైన చోట బ్యారికేడ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు అన్ని ప్రభత్వ శాఖలు పోలీస్ శాఖకు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, బిసిఆర్బి డిఎస్పీ, ఉపమామహేశ్వరరావు, వనపర్తి సీఐ, క్రిష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,అప్పలనాయుడు, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, సీసీ ఎస్ సీఐ, రవిపాల్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జేలెందర్ రెడ్డి,గోపాల్ పేట్ ఎస్సై, నరేష్, చిన్నంబావి ఎస్సై, జగన్,ట్రాఫిక్ ఎస్సై, సురేందర్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

# సీఎం బహిరంగ సభ విజయవంతనికి ఎమ్మెల్యే దిశ నిర్దేశం



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 28 (నిజం చెపుతాం) ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.వనపర్తి పట్టణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి మరియు శంకుస్థాపన కార్యక్రమాలకు మార్చ్ 2 వ తేదీన ఆదివారం రోజున వనపర్తి కి వస్తున్న సందర్భంగా వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్లో జరగబోయే బహిరంగ సభను పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి ప్రతి వార్డు నుంచి ప్రజలను పెద్ద ఎత్తున తరలించాలని వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ కి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్తల కాకుల సతీష్ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు మాజీ కౌన్సిలర్ కు 33 వార్డుల అధ్యక్షులకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# త్రివేణి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ పార్టీ



**- విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ముఖ్యం:చైర్మన్, కరస్పాండెంట్**
**- ఉత్తమ ఫలితాలే మా లక్ష్యం: ప్రిన్సిపాల్ తమ్మళ్ల శ్రీకాంత్**

భద్రాచలం, ఫిబ్రవరి 28(నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్ నందు ఉన్న త్రివేణి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫేర్వెల్ పార్టీ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కోడూరి సత్యనారాయణ, కరస్పాండెంట్ ఉషారాణి మాట్లాడుతూ, "త్రివేణి కళాశాల విద్యతో పాటు క్రమశిక్షణకూ సమ ప్రాధాన్యత ఇస్తుంది. అత్యుత్తమ వసతులు కల్పిస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి మార్గదర్శకం చేస్తున్నాం. వారి విజయానికి నిత్యం కృషి చేస్తున్నాం. తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాం.అని తెలిపారు.

# రావిమాతల ఉన్నాత పాఠశాలత ఘనంగా సైన్స్ డే



బోనకల్, ఫిబ్రవరి 28. నిజం చెపుతా%శీ%: బోనకల్ మండల పరిధిలో రావినూతల ఉన్నత పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ%శీ% లో పిల్లలు తయారు చేసిన వివిధ రకాల సైన్సు ప్రయోగాలను ప్రదర్శించారు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య. సైన్స్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. సైన్స్ లేకపోతే మానవ మనుగడ లేదు, సైన్స్ వలనే మానవుడు జీవించగలుగుతున్నాడు అని, లేకపోతే మూఢ నమ్మకాలు ఈ సృష్టిలో ఇంకా ఎక్కువయ్యాయని, రోజుకు ఒక బాబా పుట్టుకొస్తాడని, విద్యార్థులకు తెలియపరిచారు ఈ కార్యక్రమములో భౌతిక శాస్త్ర ఉపాద్యాయు సిహెచ్. కోటీశ్వరావు,పీ సరస్వతి. జీవశాస్త్ర ఉపాద్యాయిమలు వీ. ప్రమీల. జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ , సాంస్కృతికబీ కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

# క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మించడమే కామ్రేడ్

## - కొండలరావుకు మనం ఇచ్చే ఘన నివాళి

భద్రాచలం ఫిబ్రవరి 28 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:క్షేత్రస్థాయిలో సిపిఎం పార్టీని నిర్మించడమే అమరజీవి కామ్రేడ్ ఐతంరాజు కొండలరావుకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి అన్నారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు అమరజీవి కామ్రేడ్ కొండలరావు 7వ వర్ధంతి పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది.ఈసభలో ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ కొండలరావు పార్టీ ఉమ్మడి భద్రాచలం డివిజన్ కార్యాలయంలో ఆఫీస్ కార్యదర్శిగా పనిచేస్తూ నిత్యం నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారిని అన్నారు. వృత్తిదారుల సమస్యలపై జిల్లా వ్యాప్తంగా వృత్తిదారులను కదిలించి పోరాటాలు నిర్వహించారని అన్నారు.



భద్రాచలం పట్టణంలో 8వ వార్డు పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ, మనుబోతుల చెరువు, సుందరయ్య కాలనీ,ఆదర్శనగర్ కాలనీ ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ పార్టీ పట్టణ కమిటీ సభ్యునిగా ఎదిగారని గుర్తు చేశారు. తలలోనాలికలా ప్రజలతో మమేకమై పనిచేశారని అన్నారు. నేడు బూర్జువా రాజకీయాలు ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని ఎన్నికలప్పుడు డబ్బు ,మద్యంతో కొనుగోలు చేస్తే సరిపోతుందని ఆలోచనతో ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని విమర్శించారు. ఎర్రజెండా నిత్యం ప్రజలతోనే ఉంటుందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల మీదే ఉందని అన్నారు.ముందుగా కొండలరావు చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు ఎస్ డి ఫిరోజ్, అజయ్ కుమార్, డి రాఘవయ్య, కోలగాని రమేష్,శాఖ కార్యదర్శిలు డి రామకృష్ణ, ఏ.లక్ష్మణ్, సీనియర్ నాయకుడు రాజలింగం స్థానిక నాయకులు చిట్టెమ్మ ,బాయమ్మ, నాగమ్మ ,నక్క కమల, బంటు రామకృష్ణ,రాజుతదితరులు పాల్గొన్నారు.

# టైలర్స్ డేని ఘనంగా నిర్వహించారు



హుజూర్ నగర్ ఫిబ్రవరి 28 నిజం చెపుతాం న్యూస్ టైలర్స్ డే సందర్భంగా వాసవి క్లబ్ వాసవి వనితా క్లబ్ లెజెండ్ హుజూర్నగర్ వారు టైలర్స్ ని సన్మానించడం జరిగింది అలాగే ఈరోజు పెళ్లిరోజు జరుపుకుంటున్న తిప్పిరిశెట్టి ప్రభాకర్ ఉమాదేవి సన్మానించి ఫ్రూట్ కటింగ్ చేయనైనది అలాగే అమావాస్య సందర్భంగా 400 మందికి అన్నదానము జరిగినది ఈ కార్యక్రమము మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి గారి ద్వారా ప్రారంభించబడినది వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కరాలపాటి పాపారావు సెక్రటరీ వీరవెల్లి కొండలు వనితా క్లబ్ లెజెండ్ ప్రెసిడెంట్ పోలిశెట్టి ఝాన్సీ రాణి సెక్రటరీ ప్రవల్లిక పోలిశెట్టి వెంకటేశ్వర్లు ఓరుగంటి నాగేశ్వరరావు మురళి వీడియో మహేష్ సతీషు గోపి రామ్ నరేష్ వెంకటలక్ష్మి నిత్యశ్రీ ఈశ్వరమ్మ పద్మ వరలక్ష్మి స్రవంతి గీత పావని మణి తదితరులు పాల్గొన్నారు

# యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

భద్రాచలం ఫిబ్రవరి 28 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్దేజిల్లాపోలీసులప్రధానధ్యేయం:ఎస్పీరోహిత్.రాజుఐపిఎ స్.దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి వాలీబాల్పోటీలప్రారంభోత్సవకార్యక్రమంలోపాల్గొన్నజిల్లాఎస్పీరం ోహిత్.రాజుఐపిఎస్.దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఈ రోజు నుండి ములకపాడు క్రీడా మైదానంలో మొదలయిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ పరితోష్ పంకజ్ ఐపిఎస్,ఏఎస్పీ భద్రాచలం విక్రాంత్ సింగ్ ఐపిఎస్ లు పాల్గొన్నారు.నాలుగు రోజులు పాటు జరగనున్న ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలలో 54 టీమ్ లు పాల్గొననున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ, మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోను రాణిస్తూ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలనిసూచించారు.దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ ప్రాంత యువత కోసమే సుమారుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో పోలీసుల ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.త్వరలోనే స్పోర్ట్స్ కాంప్లెక్స్ నుప్రారంభించనున్నామని తెలియజేశారు.దుమ్ముగూడెం మండలం నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకుచేరుకొనిఈప్రాంతానికి,జిల్లాకి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు.జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీసు శాఖ తరపున వివిధ రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ మంచిగా చదువుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఇటీవల అండర్-19 మహిళల క్రికెట్ వరల్డ్ కప్ లో అత్యద్భుత ప్రతిభ కనబరిచి ఇండియా కప్ ను సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొంగిడి త్రిష కూడా మన జిల్లా ఏజెన్సీ ప్రాంత వాసి కావడం ఎంతో గర్వకారణంఅనితెలిపారు.క్రీడాకారులందరూ అలాంటి వారిని స్పూర్తిగా తీసుకొని



మంచిపేరుతెచ్చుకోవాలనిఆకాంక్షించారు.అదేవిధంగా ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అనంతరం పోక్సో కేసులలోని నిందితులకు ప్రస్తుత చట్టాలప్రకారం ఏ విధమైన శిక్షలు అమలు అవుతున్నాయో వివరించారు.ఈ వాలీబాల్ మండల స్థాయి టోర్నమెంటును అద్భుతంగా ఏర్పాటు చేసిన దుమ్ముగూడెం పోలీసులను మరియు భద్రాచలం ఏఎస్పీ ని అభినందించారు.

# ఘనంగా సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

## - మండల ఎస్టి సెల్ అధ్యక్షుడు రమావత్ పాండు నాయక్ ఆధ్వర్యంలో.



. నేరేడుచర్ల ఫిబ్రవరి, 28 నిజం చెపుతాం న్యూస్:.నేరేడుచర్ల మండల పరిధిలోని శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286జయంతి వేడుకలు శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు .బంజారా నాయకులు ఈ కార్యక్రమంలో సంతుసేవాలాల్ మహారాజ్ సేవలుకొనియాడారు .సంతు సేవాలాల్ 286 జయంతి వేడుకలను నేరేడుచర్ల మండల పట్టణ పరిధిలో పులగం బండ తండా గ్రామపంచాయతీ రోడ్డు నుంచి నేరేడుచర్ల పట్టణంలో భారీగా ర్యాలీ నిర్వహించారు అనంతరం బంజారా మహిళలు ఆటపాటలను నృత్యాలతో సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలుజరుపుకున్నార,ఎస్ .టి .బంజారా నాయకులు నేరేడుచర్ల మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమావత్ పాండు నాయక్ ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భోజనా కార్యక్రమాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో రమావత్ కిరణ్ నాయక్, సైదా నాయక్, శ్రీనివాస్ నాయక్, కోటి నాయక్, రవీందర్ నాయక్ ,నరేందర్ నాయక్, మంగ్యా ,అంజి, శ్రీధర్, భాస్కర్, నాగార్జున , హేమ్లు, లక్ష్మా, భీమ్లా ,అశోక్ నాయక్, సైదా, రమేష్ ,శంకర్ నాయక్, హుస్సేన్ ,శ్రీరాములు , గొనియా, సైదా నాయక్, బంజారా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల పట్టణంలోఘనంగా టైలర్స్ డే



నేరేడుచర్ల ఫిబ్రవరి 28, నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల చౌరస్తాలో టైలర్స్ డే సందర్భంగా నేరేడుచర్ల మండల ఓనర్స్ యూనియన్ అధ్యక్షతన కుట్టు మిషన్ కనిపెట్టిన విలియమ్స్ ఓ గారికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించిన టైలర్స్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడు సికేరా టైలర్ ఎస్.కె చాంద్ పాషాఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు ని వినియోగించుకోవాలనిప్రతి ఒక్క టైలర్ కి ప్రభుత్వం తరఫునుంచి సబ్సిడీ మీద లోన్స్ ఇప్పించగలరని ప్రభుత్వాన్ని కోరుతూ కొంతమంది సీనియర్ టైలర్స్ కి సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలోటైలర్స్ ఓనర్స్ ఎస్ ఎస్ టైలర్ శ్రీనివాస చారి శ్రీ సాయి టైలర్ పిల్లలమర్రి పుల్లారావు మాక్స్ టైలర్ ఎస్కే లతీఫ్ విమల్ టైలర్ రాజేష్ జె ఎస్ టైలర్ జోసెఫ ఆనంద్ టైలర్ ఆనంద్ సీనియర్స్ టైలర్స్ ఎస్కే బషీర్ ఎస్ కే సైదులు రాపోలు శంకర్ ఎస్కే మైబెల్లి కాల ప్రసాద్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ కార్యదర్శి బత్తిని అంజయ్య ఎర్ర మాద సైదులు లక్ష్మయ్య కీర్తి వెంకటేశ్వర్లు ఎస్ కే బాల సైదా చిట్టి ప్రోలు శీను శ్రీనివాసచారి కొండ బాలకృష్ణ నామని రవి రఫీ మీరా రెబ్బ సత్యనారాయణ గంజి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ విజయం కోదాడ ఆధ్వర్యంలో టైలర్స్ లకు బహుమతులు అందజేత



కోదాడ, ఫిబ్రవరి 28 (నిజం చెపుతాం)వాసవి క్లబ్ విజయం కోదాడ ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం వెనుక గల టైలర్స్ మహిళలకు టైలర్స్ డే సందర్భంగా వారిని వాసవి క్లబ్ విజయం ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ జల్లా జనార్ధన్ రావు శాలువా కప్పి బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టైలర్స్ మహిళలు మాట్లాడుతూ. టైలర్స్ డే సందర్భంగా వాసవి క్లబ్ విజయం కోదాడ తరపున మహిళ టైలర్స్ లకు శాలువా కప్పి బహుమతులు అందజేసి మమ్మల్ని గుర్తించి శుభాకాంక్షలు తెలియజేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సోమిశెట్టి సతీష్, కోశాధికారి కనుమర్ల పూడి శ్రీహరి, అన్నం రమేష్ బాబు, గరినే నరసింహారావు, బ్రాహ్మణపల్లి పవన్ మరియు వాసవి క్లబ్ పెద్దలు ఇతర హోదాలో ఉన్న పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి నోట్ పుస్తకాల పంపిణీ...




## - లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో.

సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి 28 నిజం చెబుతాం న్యూస్ :జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు గరిడేపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ కీతవారిగూడెం పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎం సువర్ణ అధ్యక్షతన పదవ తరగతి 24 మంది విద్యార్థులకు కంపాస్ బాక్స్ మరియు నోట్స్లు క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగ కీతవారిగూడెం పాఠశాల విద్యార్థులకు లినేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని అందించడం అభినందనీయమని లయన్స్ క్లబ్ వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కూడా




పరీక్షల సామాగ్రిని అందించిందని తెలియజేశారు లయన్స్ క్లబ్ సేవలో భాగంగా ఇలా ప్రభుత్వ పాఠశాల ల పేద విద్యార్థులకు నిరంతరం సేవను అందిస్తుంది అని తెలియజేశారు లిక్లబ్ జోన్ చైర్మన్ లిచల్లా ప్రభాకర్ రెడ్డి సహకారం తోలిఈ పరీక్ష సామాగ్రిని అందించడంజరిగింది.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జి .హెచ్.ఎం. చింతకుంట్ల పూర్ణచంద్ర రెడ్డి , లయన్స్ క్లబ్ సభ్యులు చత్రం విశ్వనాథ్ ఉప్పాల లక్ష్మారెడ్డి సరికొప్పుల నాగేశ్వరరావుపాఠశాల ఉపాధ్యాయులు నర్సిరెడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో టైలర్స్ లకు ఘన సన్మానం



కోదాడ, ఫిబ్రవరి 28 (నిజం చెపుతాం టైలర్స్ డే సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం వెనుక గల టైలర్స్ మహిళలకు టైలర్స్ డే సందర్భంగా కోదాడ పట్టణ బిజెపి పార్టీ నాయకులు జల్లా జనార్ధన్ రావు, మల్లెబోయిన వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో టైలర్స్ మహిళలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టైలర్స్ మహిళలు మాట్లాడుతూ. టైలర్స్ డే సందర్భంగా మమ్మల్ని గుర్తించి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మోదీ నాయకత్వంలో మహిళలకు ప్రాధాన్యతను ఇచ్చి గౌరవించి సన్మానించినందుకు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంపేట భాగ్యరాజు, కనుమర్లపూడి శ్రీహరి, కోదుమూరి రామకృష్ణ, మరియు టైలర్స్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ నియోజకవర్గ అధ్యక్షులుగా శివ నాయక్ నియామకం



సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి 28 నిజం చెపుతాం న్యూస్:సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు గా పాలకవీడు మండలం బెట్టే తండ గ్రామానికి చెందిన ధీరావత్ శివ నాయక్ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణ,ప్రధాన కార్యదర్శి జానకి రాములు సూచనల మేరకు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయిన శివ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు

హుజూర్ నగర్ ఫిబ్రవరి 28 నిజం చెబుతాం న్యూస్ హుజూర్నగర్ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు సభా అధ్యక్షత వహించిన బానోతు తులసి రామ్ నాయక్ సాంప్రదాయ గురువులచే బోగ్ బండారు కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది జయంతి ఉత్సవానికి ముఖ్యఅతిథిగా భూక్య మంజు నాయక్ గారు పాల్గొని జాతిని ఉద్దేశించి సేవాలాల్ వారసత్వం పుంజుకొని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ మాజీ జెడ్పిటిసి మోతిలాల్ నాయక్ జిల్లా గిరిజన నాయకులు ధరావత్ నవీన్ నాయక్ లకావత్ సైదులు నాయక్ మాలోతు భీముడు నాయక్ మాజీ ఎంపీపీ పార్వతి కొండా నాయక్, మాజీ సర్పంచ్ బానోతు వీటీ నాయక్ తేజావత్ రాజా నాయక్ తేజవత్ సైదులు తేజావత్ రవి నాయక్ మాజీ ఎంపిటిసిలు బాల నాయక్ భరత్ నాయక్ నీమ నాయక్ శౌరినాయక్ మాజీ సర్పంచ్ హుస్సేన్ నాయక్ లక్ష్మీబాయి తన్నీరు మల్లికార్జున కోతి సంపత్ రెడ్డి, సక్రు నాయక్ సిపిఎం పాండు రవి నాయక్ అంబేద్కర్ చరణ్ నాగరాజు భాస్కర్ నాయక్ నాగేశ్వరావు శీను నాయక్ యాంకు ప్రేమ్ మాజీ సర్పంచ్లు రవి నాయక్ రామారావు నాయక్ గోవిందు నాయక్ పిఎసిఎస్ వైస్ ప్రెసిడెంట్ బాబు నాయక్ మధునాయక్ లిఫ్ట్ చైర్మన్ నాగు నాయక్ సిరి హాస్పిటల్ మేనేజ్మెంట్ నాగు నాయక్ మాజీ ఎంపీటీసీ బక్షా నాయక్ మోహన్ భూక్య రవీందర్ నాగు నాయక్ చింటూ హుజూర్నగర్ నియోజకవర్గ గిరిజన నాయకులు తదితరులు అదేవిధంగా హుజూర్నగర్ ఆర్ డి ఓవంగర శ్రీనివాసులు డిఎస్పి శ్రీధర్ రెడ్డి సీఐ చరమంద రాజు ఏడు మండలాల ఎమ్మార్వోలు ఎంపీడీవోలు ఎలక్ట్రిసిటీ ఏ డి సక్రు నాయక్ అగ్రికల్చర్ ఏడి రవి నాయక్ ఇస్లావత్ బాలాజీ నాయక్ కృష్ణ నాయక్ చంద్రమౌళి కోలాటం మాస్టర్ శివాజీ పూజారులు ప్రేమ్చంద్ నాయక్ సోమల దాదా పెద్ద



ఎత్తున గిరిజన సాంప్రదాయ వస్త్రధారులతో హుజూర్నగర్ ఇందిరా సెంటర్ నుండి పాత బస్టాండ్ నుండి భారీ ర్యాలీ గా వెల్లి టౌన్ హాల్ నందు సభ నిర్వహించడం జరిగింది

# కీతవారిగూడెం గ్రామాన్ని మండల ఏర్పాటుకు అఖిలపక్ష సమావేశం



గరిడేపల్లి ఫిబ్రవరి 28(నిజం చెపుతాం) కీతవారిగూడెంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామాన్ని మండలంగా చేయాలని కోరుతూ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం రోజు జరిగిన ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన గడేపల్లి మండల కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు షేక్ చాంద్ మియా గారు మాట్లాడుతూ మన గ్రామం అన్ని గ్రామాలలో సెంటర్లో ఉన్నందున మన అందరం 14 గ్రామ పంచాయతీల అఖిలపక్ష నాయకులను కలిసి భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి విన్నవించుటకు 06:03:2025 న కీతవారిగూడెం శ్రీ సత్యసాయి కళ్యాణ మండపంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఇట్టి సమావేశానికి మండల అఖిలపక్ష నాయకులు హాజరవుతారు. ఈ తీర్మానంలో నాయకులు కీత సోమయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, తుమ్మల సైదులు, పొలంపల్లి ఆనంద్ బాబు, నర్సింగ్ అంజయ్య, నర్సింగ్ నాగ సైదులు, బాదే నర్సయ్య, బొల్లెపల్లి సైదులు, బొల్లెపల్లి శ్రీను, కోమట్రాజు నాగయ్య, బండారు సైదులు, బండారు బిక్షం, బండారు అంజయ్య, పిడమర్తి సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్లు పెన్నుల పంపిణీ



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 28 (నిజం చెపుతాం) న్యాస్జ గిత్యాల జిల్లా. ఇబ్రహీంపట్నం మండలం డబ్బా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రాబోవు పరీక్షల దృశ్య బీసీ విద్యార్థి నాయకుడు కోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు భవిష్యత్తులో విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలు అధికమించాలని డబ్బా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన పేర్కొనారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు నవీన్ నితీష్ రాజశేఖర్ పాల్గొన్నారు


# విద్యార్థులను పరామర్శించిన బీఆర్ఎస్ యువనాయకులు వై. మురళీకృష్ణ యాదవ్



షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 28 రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను షాద్ నగర్ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తనయుడు, పార్టీ యువ నాయకుడు వై మురళి కృష్ణ యాదవ్ పరామర్శించారు. వీర్లపల్లి, చర్ల అంతిరెడ్డి గూడ, అప్పారెడ్డి గూడ గ్రామాలకు చెందిన చిన్నారులు ఆటోలో పాఠశాలకు బయలుదేరి వెళుతుండగా ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో గాయపడ్డ పలువురు విద్యార్థులను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించగా వారిని మురళి కృష్ణ యాదవ్ పరామర్శించారు. వైద్య సిబ్బందితో ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మురళి కృష్ణ యాదవ్ వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, వీర్లపల్లి మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, పాండు, నాయకులు శ్రీధర్ రెడ్డి, వీరేశం గుప్తా, చీపిరి రవి యాదవ్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, రాజరమేశ్వర్ రెడ్డి, చందు నాయక్, నందిగామ శ్రీనివాస్, గుండు అశోక్ తదితరులు ఉన్నారు

# నరేందర్ యాదవ్ 12వ వర్ధంతి..





గండిపేట,ఫిబ్రవరి28(నిజం చెపుతాం)బిజేపి పార్టీ సీనియర్ నాయకులు దివంగత నేత నరేందర్ యాదవ్ 12 వ వర్ధంతి సందర్భంగా లంగర్ హౌజ్ లో గోల్కొండ, లంగర్ హౌజ్ డివిజన్ బిజేపి అధ్యక్షులు గంపాల సతీష్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... లంగర్ హౌస్ లోబిజేపి పార్టీని తన హయాంలోనే బలోపేతం చేసినట్లు పేర్కొన్నారు. ఆయన సేవలు మరువలేనివని అన్నారు. విద్యార్థులకు పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 ( నిజం చెపుతాం ) : - ఎం సి పి యు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎంసీపీ ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి మాట్లాడుతూ గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను నిర్బంధ విధానాలతో స్వేచ్ఛ స్వాతంత్రాలను హరించి ప్రశ్నించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే స్వేచ్ఛ వాతావరణం లేకుండా చేసిన బి ఆర్ ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఓడించి ఉన్న ఆశలతో మీకు ఓటు వేసి అధికారంలోకి తెచ్చారు. అందుకోసం ప్రజలు చేసిన త్యాగం కేసిఆర్ రాష్ట్ర ఖజానాను దివాలా తీయించి మిగులు బడ్జెట్గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మీకు అనేక సభల్లో చెబుతూనే దివాలా తీసిన రాష్ట్ర బడ్జెట్ను దృష్టిలో పెట్టుకోకుండా ప్రజలకు అరచేతుల వైకుంఠ చూపించి ఆరు గ్యారెంటీ లతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి టిఆర్ఎస్ అప్పులపై చేస్తున్న ప్రచారం కన్నా చేసిన ఎన్నికల ఆరు గ్యారెంటీ ల అమలుపై దృష్టి పెట్టడంలో వైఫల్యం చెందారు. ఈ అవకాశం కోసం కాచుకొని ఉన్న ఫాసిస్ట్ బిజెపి నియంతృత్వ అవినీతి విఆర్ఎస్ లు తిరిగి ప్రజలను మోసం చేయడానికి చేస్తున్న ప్రచారానికి మీ పాలన వైఫల్యమైన కారణం అవుతున్నది. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి. వీటి అమలుకు కావలసిన నిధులను ఈ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించాలి, హామీల అమలకు కావలసిన నిధుల సేకరణకు 100 కోట్ల ఆస్తి పైబడి ఉన్న వారందరికీ ప్రజా సంక్షేమ టాక్స్ ని అమలు చేయాలి. బడ్జెట్లో విద్య, వైద్య, మహిళ, యువజన సంక్షేమ రంగాలకు 40 శాతం నిధులు కేటాయించాలి. గత ప్రభుత్వాలు ఇచ్చిన అసైన్డ్ భూములలో ఉన్న పేద ప్రజలకు చట్టబద్ధత కల్పించి పట్టాలు ఇవ్వాలి వారందరికీ ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలి. ప్రభుత్వ భూములను చట్టంలో ఉన్న వసుగులు ఆసరాగా చేసుకుని రెవెన్యూ అధికారులతో కలిసి అక్రమంగా చేసుకున్న పట్టాలను రద్దుచేసి పేద ప్రజలకు పంపిణీ చేయాలి. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం మంజూరు చేయాలి. జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను 6 నెలల్లో పూర్తి చేయాల్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రవర్ణ పేద ప్రజల జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలు నిర్వహించాలి. శాసనసభ చట్ట సభల్లో బీసీలకు బిసి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించే తీర్మానం ఆమోదించి కేంద్ర ప్రభుత్వంపై వ్యక్తిని దేవాలయం. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానించాలి రానున్న బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి. ప్రైవేట్ విద్యా రంగాన్ని రద్దు చేయుటకుచర్యలు తీసుకోవాలి. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర వ్యాప్తంగా ఒత్తిడి పెంచే విధంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించి ఢిల్లీకి అఖిలపక్ష పార్టీల బృందాన్ని తీసుకుపోవాలి. అని డిమాండ్ చేశారు ఎంసీపీ ఐ (యు)గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు తాండ్ర కళావతి, ఏఐఎఫ్డి డబ్ల్యు హైదరాబాద్ అధ్యక్షురాలు వి. అనిత కమిటీ సభ్యులు బి విమల, మియాపూర్ డివిజన్ నాయకులు జి శివాని, యం డి సుల్తానా బేగం, అమీనా బేగం ఇందిరా, డి లక్ష్మి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి పైపులైన్ లీకేజీ - రెండు సంవత్సరాలుగా పరిష్కారం లేని సమస్య...

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి జనసేన ఇంచార్జ్ డా. మాధవ రెడ్డి ఈరోజు బిక్షపతి ఎంక్లేవ్ కాలనీని సందర్శించి, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యలు, చెత్త, మరియు మంచినీటి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజలు అత్యంత కీలకంగా ఎదుర్కొంటున్న సమస్య మంచినీటి పైపులైన్ లీకేజీ. మూడు ప్రధాన చోట్ల పైప్ బ్రేక్ అవడంతో రోజుకు వేల లీటర్ల నీరు మురుగు నీటితో కలిసిపోతుంది. స్థానికులు ఇప్పటికే రెండు సంవత్సరాల క్రితం వాటర్ బోర్డుకు ఫిర్యాదు చేశారు, కానీ ఇప్పటికీ పైపు మార్పు జరగలేదు. ఈ సమస్య ప్రజల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి %-% లేకుంటే జనసేన బలమైన పోరాటం చేస్తుంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులు తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలి. మురుగు నీటి సమస్యను నిర్లక్ష్యం చేయడం బాధాకరం. తక్షణ చర్యలు లేకపోతే, జనసేన తీవ్ర నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతుంది.” స్థానికులు అనేక మార్లు హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి (హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై ) అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర అసంతృప్తికి కారణమైంది. బ్రిడ్జిపై చెత్త, దుర్వాసన, దోమల సమస్య %-% స్ట్రీట్ డాగ్స్ వల్ల రాత్రిళ్లు నడవడం కష్టం. బ్రిడ్జిపై పేరుకుపోయిన చెత్త వల్ల దుర్వాసన, దోమలు, అనేక వ్యాధులు వ్యాపిస్తున్నాయి. స్ట్రీట్ డాగ్స్ కారణంగా రాత్రివేళ ప్రజలు రోడ్లపై నడవడం కూడా కష్టమైపోయింది. జిహెచ్ఎంసి మరియు హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కరించడంలో విఫలమయ్యారు. జనసేన పార్టీ ప్రజల పక్షాన నిలుస్తుంది. ప్రభుత్వం స్పందించకుంటే, ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టి, సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో జనసేన శేరిలింగంపల్లి ఇంచార్జ్ డాక్టర్ కొత్తపల్లి మాధవ రెడ్డి , చందానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వులిసి శ్రీనివాసరావు, చందానగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అడ్డాల ఏడుకొండలు,



హాఫీజ్పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నిరంజన్,ఐటీ వింగ్ ప్రదీప్ చౌడిచెట్టి శ్రీనివాసరావు, యానాల సాయి కృష్ణారావు, పంతాల సాయిరంగా, మరియు జన సైనికులు , కాలనీవాసులు పాల్గొన్నారు.

# రైతన్నలకు తప్పని యూరియా తిప్పలు..

లోకేశ్వరం, ఫిబ్రవరి 28 (నిజం చెపుతాం) రైతున్నలు ప్రొద్దున లేవగానే పొలాలకు పరిగెడతారు. వారు పంటను కాపాడుకోవడానికి ఆరు కాలం పగలు, రాత్రి తేడా కష్టపడుతూ ఉంటారు. ఎండలు ఎక్కువ అవడంతో పొలాలలో పంటలకు నీరు అందించడానికే సమయం సరిపోవడం లేదు రైతన్నలకు. దీనితో పాటు యూరియా కొరత ఏర్పడడంతో గత వారం రోజులుగా సహకార సంఘం లో యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడడం ఒక పనిగా మారింది. అల్పాహారాలు సేవించకుండా ఏడు గంటలకి సహకార సంఘం చేరుకుంటున్నారు. ప్రొద్దున 9 గంటలకు అన్నం తిని పొలానికి వెళ్లే రైతన్న మధ్యాహ్నం 12 గంటల వరకు యూరియా బస్తాలకోసం తిండి లేక క్యూ లైన్ లో నిలబడుతున్నారు. అయినా ఇంకా కొందరికి యూరియా బస్తాలు దొరకక తిరిగి ఇంటికి వెల్లి పోతున్నారు. ఒక్కొక్కరికి ఐదు యూరియా బస్తాలు మాత్రమే ఇవ్వడం మరియు ప్రతి ఒక్కరి వేలి ముద్రలు తీసుకోవడం వలన టోకెన్ ఇవ్వడానికి చాలా సమయం పడుతుంది. మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే కనీసం యూరియా కొరతను కూడా తీర్చలేక పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి పొట్ట దశలో ఉండడం వలన పొట్ట దశ దాటకముందే యూరియాను పంట పొలానికి అందించాల్సి ఉంటుంది ఒకవేళ ఈ సమయానికి పంట పొలానికి యూరియా అందకపోతే దిగుబడి తగ్గిపోతుంది. ఇటు సహకార సంఘంలోనూ మరియు ఆటు ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులలో కూడా యూరియా అందుబాటులో లేక రైతులు తీవ్ర



ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం మరియు అధికారులు తగు చర్యలు తీసుకొని యూరియా అందుబాటులో ఉండేలా చూడాలని రైతుల కోరుతున్నారు.

# పోన్కల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

మామడ మండల్ ప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి28(నిజం చెపుతాం ).మామడ మండలం పోన్కాల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అనేక కార్యక్రమాలు నిర్వహించారు.. విద్యార్థులకు సైన్స్ యొక్క ప్రాముఖ్యతను మరియు విద్యార్థులు శాస్త్రీయ దృక్పదని ఏవిధంగా కలిగి ఉండాలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైస అరవింద్ కుమార్ ఈ సందర్భంగా ఉద్దేశించిన కార్యక్రమంలో ప్రసంగించారు నిత్యజీవితంలో సైన్సుని విస్మరించరాదని ఎవరైతే శాస్త్రీయ వైఖరులు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉంటారో వారు ఈ రంగంలో విజయాలు సాధిస్తారని తెలియజేశారు. ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని నూతన ఆవిష్కరణ వైపు తమ యొక్క మేధస్సును మళ్లించాలని తెలియజేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ మరియు ఉపన్యాసం అలాగే రంగోలి పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.



ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సైన్స్ కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మైస అరవింద్ కుమార్ సైన్సు



ఉపాధ్యాయులు ,ఇతర ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా జర్నలిస్ట్ కు రు.14వేల ఆర్థిక సహాయం..

**- ఐక్యతను చాటుకున్న కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు,**

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేత,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 28( నిజం చెబుతాం )సహచర మహిళా జర్నలిస్ట్ మమత తండ్రి కన్నయ్య ఇస్త్రారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.తోటి విలేకరులు వారికి తోచిన మేరకు మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులు మమత ను మౌలాలి హౌసింగ్ బోర్డ్ కాలనీ రాజీవ్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ విలేకరులతో కలసి పరామర్శించి రూ.14 వేల ఆర్థిక సహాయం అందజేశారు.మృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులలో ఒక్కరికి కష్టం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు ఐక్యతగా ముందుకు వెళ్లడం ఒకరికొకరు సాయం చేసుకోవడం అభినందనీయమన్నారు.ఆర్థిక సహాయం అందజేతలో కాప్రా ప్రెస్ క్లబ్బులకు సంబందించిన సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నర్సింహులు యాదవ్,దొమ్మటి కిరణ్ కుమార్, గుమ్మడి రోజరాణి,బెల్దే అశోక్, ఏంపల్లి పద్మారెడ్డి, వెంకట్, రామచంద్రమూర్తి, గంగి కృష్ణ, ముత్యం ముకేశ్ గౌడ్,జి.శ్రీనివాస్ రావు, గుమ్మడి హరిప్రసాద్,నిరంత్ గౌడ్,కిర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 28 ( నిజం చెబుతాం ) ఉప్పల్ భగయత్ లో స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిర్వహించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ కాలభైరవ స్వామి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు, అనంతరం ఆలయ అర్చకులు రామకృష్ణ శర్మ కన్నయ్య పంతులు హెూదాలతో పాటు తీర్థప్రసాదాలు అందించారు, అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ విజన్ సేవలు అభినందనీయం..






**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 28 ( నిజం చెబుతాం )ఎన్నో యేండ్ల నుండి వరల్డ్ విజన్ చేస్తున్న సేవలు అభినందనీయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం మౌలాలి హౌసింగ్ బోర్డు డివిజన్ రాజీవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో వరల్డ్ విజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ పేద వారికి అండగా నిలుస్తున్న వరల్డ్ విజన్ చేస్తున్న సేవలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు.ఆరోగ్య పరంగా ఎలాంటి ఆపద వచ్చిన తన దృష్టికి తీసుకుని రావాలని ఆయన అన్నారు. తన ట్రస్ట్ ద్వారా అనేక సేవ సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు జంపాల్ రెడ్డి సీసీస్ ప్రతినిధి పద్మ రెడ్డి, శ్యామ్ సన్, ఎన్జీవో శ్యామల దేవి, రన్ అస్,బీవీ కృష్ణ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





చౌటుప్పల్,ఫిబ్రవరి 28 ( నిజం చెవ్పుతాం ): యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు చౌటుప్పల్ మున్సిపాలిటీలో శనివారం ఉదయాన్నే పలు వార్డులలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ మంచినీరు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.వార్డు లలోని ప్రజలు కాలనీలోని సమస్యలు వారికి వివరించారు ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ కె. నర్సింహారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,డాక్టర్ కాటం రాజు మరియు మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీడాక్టర్ కు షోకాజ్ నోటీసులుయాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు చౌటుప్పల్ పర్యటనలో భాగంగా శనివారం ఉదయం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు వారి తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చౌటుప్పల్ ప్రభుత్వ హాస్పిటల్ లో విధులకు గైర్హాజరైన డాక్టర్ శ్రవణ్ కుమార్ కు నోటీసులు జారీ చేశారు.వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి,వారికి సేవ చేయాలని సూచించారు.రోగులకు అందుతున్న వైద్య సేవలను నేరుగా రోగుల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు.

# జాతీయ సైన్స్ దినోత్సవం...








మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 28 ( నిజం చెబుతాం )ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్లో సైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28, 2025 పురస్కరించుకుని కళాశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది. అందులో భాగంగా విద్యార్థులకు క్విజ్, సైన్స్ రంగోలి జిజ్ఞాస ప్రాజెక్టులు వివిధ విభాగాలలో పిల్లలు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శింప చేసి అందులో ఉన్నత స్థాయి విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఉత్తీర్ణత సాధించిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి, ద్వితీయ తృతీయ బహుమతులు నగదు బహుమతులు వారి భవిష్యత్తుకు బాటలు వేసే పోటీ పరీక్షలకు సంభందించిన పుస్తకాలను కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ డా. రవి ప్రసాద్ ఈ కార్యక్రమానికి ముఖ్య కన్వీనర్ భౌతిక శాస్త్ర విభాగాధిపతి డా. శ్రీనివాస్ రావు, అకడమిక్ కో ఆర్డినేటర్ గీతా మేడం , కంప్యూటర్ విభాగం డా. యమున మేడం,రాజనీతి శాస్త్ర విభాగం డా. రాజశ్రీ మేడం , డా. తిరుపతయ్య , సత్యనారాయణ , విజయ్ కుమార్ అధ్యాపకులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

# సీఎం కు ఉత్తరాలు రాసిన ఉద్యమకారులు




వలిగొండ ఫిబ్రవరి 28 (నిజం చెపుతాం)ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న ఆధ్వర్యంలో ఉద్యమకారులు ముఖ్యమంత్రికి ఉత్తరాలు రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ మండలంలోని ఉద్యమకారులందరూ ఆయనకు లేఖలు రాశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య, ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, మండల అధ్యక్షురాలు హైట్ పాముల పుష్ప, జిల్లా సాంస్కృతిక అధ్యక్షుడు మల్లం వెంకటేశం గౌడ్, కదిరిని స్వామి, కొండూరు సత్తయ్య, కన్నెకటి శ్రీనివాస్ చారి, కుసునూరు లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి

**- గుండగోని జయశంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు టీయూడబ్ల్యూజే హెచ్ -143**




మునుగోడు ఫిబ్రవరి 28 (నిజం న్యూస్): జర్నలిస్టులకు ప్రయోజనం చేకూర్చే అక్రిడేషన్ కార్డుల జారీలో కోతలు విధించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అవసరమైతే రోడ్డు ఎక్కి అయినా జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా ప్రత్యక్ష పోరాటాలకు టి యు డబ్ల్యూ జే హెచ్ -143 యూనియన్ ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధంగా ఉంటుందని సంఘం జిల్లా అధ్యక్షులు గుండగోని శంకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మునుగోడు నియోజకవర్గం జర్నలిస్టుల విస్తృతస్థాయి సమావేశం టీయూడబ్ల్యూజే హెచ్ -143 ఆధ్వర్యంలో గట్టుప్పల్ లోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. టీయూడబ్ల్యూజే ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘం ఏ ఒక్క పార్టీకి వ్యతిరేకం, అనుకూలం కాదని, ఏ ప్రభుత్వం ఉన్నా జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా, వారి సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తుందని ఆయన వెల్లడించారు. తెలంగాణలో 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వంతో జర్నలిస్టులకు అవసరమైన అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిధిని సమకూర్చుకొని కరోనా సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలిచి ఒక్కొక్క కుటుంబానికి రెండు లక్షల రూపాయలు సహాయం అందించడంతోపాటు, వారి పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని,, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులందరికీ అండగా నిలిచిన చరిత్ర టీయూడబ్ల్యూజే హెచ్ -143కి దక్కుతుందని గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు. జర్నలిస్టుల యూనియన్ ను పటిష్టవంతం చేయడానికి మండల స్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తే వారం రోజుల్లోగా సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి యూనియన్ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలోని చండూరు, నాంపల్లి, మరి గూడెం, గట్టుప్పల్, మునుగోడు, మండల కమిటీలను నూతన కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సభ్యత్వం ఉన్నవారికి మాత్రమే కమిటీలలో చోటు కల్పించాలని గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు. జర్నలిస్టుల విస్తృతస్థాయి సమావేశానికి ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ అవార్ భాస్కర్ కార్యక్రమానికి హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు సీనియర్ జర్నలిస్ట్ గాలెంక గురుపాదం మాట్లాడుతూ జర్నలిస్టులకు పైసా ఆదాయం లేకున్నా ఈర్ష స్వభావంతో కలిసికట్టుగా ఉండడం లేదని, ఐక్యత లోపిస్తే జర్నలిస్టుల ఉనికి ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు. టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు పోలగోని లక్ష్మీకాంత్ గౌడ్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే -143 నూతన కమిటీకి అధ్యక్షులుగా బొడ్డుపల్లి సతీష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కోడి రాములు ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కామిశెట్టి యాదయ్యను ఎన్నుకున్నారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీని ప్రకటిస్తామని నూతన అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి సతీష్, కోడి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎం గాలయ్య, శ్రీశైలం, రామస్వామి, జి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు...